# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


నరేందర్ రెడ్డి వైపు పట్టభద్రుల చూపు





తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | ఆదివారం | 17.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అముల్యం





## లగచర్ల ఘటనలో మరో 8 మంది అరెస్ట్

పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

ఇప్పటికే 17 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన పోలీసులు

కేసు దర్యాప్తు మరింత ముమ్మరం

2



## గ్రూప్3 పరీక్షలకు సర్వం సిద్ధం

నేడు రేపు జరగనున్న పరీక్షలు

అన్ని ఏర్పాట్లు చేసిన టీజీపీఎస్సీ

అభ్యర్థులకు కీలక సూచనలు

2



మహారాష్ట్రలో ప్రజా తీర్పును కాలరాశారు

# శిండే.. అజిత్ గుజరాత్ గులాంలు

## చంద్రాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం

ఏడాదిలోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం

మహారాష్ట్రలో సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్‌నాథ్ శిండే.. అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు. హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్, షోలాపూర్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న

మిగతా 2లో..

## కేసీఆర్ సూచనతోనే కిషన్‌రెడ్డి అధ్యక్షుడయ్యారు

### కలెక్టర్ మీద దాడిని సమర్థించడం సరికాదు

మూసీ వద్ద నిద్రలేచాక నిజాలు చెప్పాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనతోనే కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని దక్కించుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్ సూచనతోనే మూసీ నిద్రకు సిద్ధమయ్యారని విమర్శించారు. కిషన్ రెడ్డి డీఎన్ఏ పరీక్ష చేయించుకోవాలని ఎద్దేవా చేశారు. ఆయన అసలు తెలంగాణ బిడ్డేనా? తెలంగాణ బిల్లు

మిగతా 2లో..

## రేవంత్‌రెడ్డికి ఆ నలుగురే రక్షణ



సీఎంను కంటికిరెప్పలా చూసుకుంటున్న బీజేపీ నేతలు

బండి సంజయ్, రఘునందన్, విశ్వేశ్వర్‌రెడ్డి, ధర్మపురి అర్వింద్ రక్షణగా ఉంటున్నారు

వీరు రేవంత్‌రెడ్డి పార్టీలో ఉన్నారా? బీజేపీలో ఉన్నారా?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

## రేవంత్‌రెడ్డిది తుగ్లక్ పాలన

### ఆయనకు నడమంత్రాన ఈ పదవి వచ్చింది

2

పేదల బ్రతుకుల్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుండు

ఏడాదిగా వారికి ప్రశాంతత లేకుండా చేశావు

మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

మూసీ ఇండ్ల బాధితులకు రక్షణగా ఒక్కరోజు నిద్ర కార్యక్రమం





ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు లగచర్ల బాధితుల

## ఫిర్యాదు

గ్రామంలో పర్యటిస్తామని అసభ్యంగా ప్రవర్తించారు

భూములు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాలి

2

రైతుల ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకోవాలి

## వచ్చే ఎన్నికల్లోగా బీఆర్ఎస్ చాప్టర్ క్లోజ్

పదేండ్లు పాలించి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదు

తెలంగాణను అన్ని విధాలుగా దోచుకున్నరు

గత ప్రభుత్వం కంటే మేము మెరుగైన పాలన అందిస్తున్నం

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

2



## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

బాసర ట్రిపుల్ ఐటీలో ఏబీవీపీ నాయకులపై దాడి, అరెస్ట్‌లు దుర్మార్గం

అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2





## నల్గొండకు మేం వ్యతిరేకం కాదు

అక్కడి రైతులకు బీజేపీ అండగా ఉంటుంది

పేదల ఇల్లు కూలితే మూసీ ప్రక్షాళన జరగదు

కంపెనీల కాలుష్యం రాకుండా అడ్డుకోవాలి

2

కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్‌రెడ్డి

అంబర్‌పేట తులసీరామ్‌నగర్‌లో మూసీ నిద్ర కార్యక్రమం



## లగచర్ల ఘటనలో మరో 8 మంది అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.



## విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

# శిండే.. అజిత్ గుజరాత్ గులాంలు

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.



# రేవంత్‌రెడ్డికి ఆ నలుగురే రక్షణ

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

రేవంత్‌రెడ్డికి ఎప్పుడు కష్టం వచ్చినా కేంద్రమంత్రి బండి సంజయ్ ముందు నిలబడతారని, రెప్పవాల్చకుండా... రక్షణగా ఉంటూ కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బండి సంజయ్ కేంద్ర సహాయమంత్రిగా కాకుండా రేవంత్ రెడ్డి సహాయమంత్రిగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డిని తిడితే... రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ వంటి బీజేపీ ఎంపీలకు కోపం వస్తోందని ఆరోపించారు. ఈ నలుగురు బీజేపీ నేతలు రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా ఉంటున్నారన్నారు. వీరు రేవంత్ రెడ్డి పార్టీలో ఉన్నారా? లేక బీజేపీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. పలువురు కాంగ్రెస్ నేతలు ఈ రోజు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బఫర్ జోన్‌లో ఉన్నాయని ఇళ్లను కూలగొడుతున్నారని, మరి పెద్ద పెద్ద కంపెనీలకు అదే భూమి ఇచ్చి షాపింగ్ మాల్స్ కట్టుకోమని ఎందుకు చెబుతున్నట్టని సీఎంను నిలదీశారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లలో నుంచి మురికి నీరు, మాల్స్ నుంచి సుగంధపు వాసన వస్తుందా? అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో దేవుళ్ల మీద కూడా ఒట్టేశారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి కొన్ని సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నాయని, అందుకే ఎత్తైన కుర్చీలు వేసుకుని కూర్చుంటున్నారని, లేదంటే రెండు కుర్చీలు వేసుకుని కూర్చుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎత్తైన కుర్చీలో కూర్చుంటే పెద్దోడివి అయిపోవని చురకఅంటించారు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలన్నారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంలో చూస్తే అదానీ దొంగ అని రాహుల్ గాంధీ అంటారని, కానీ అదే అదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేస్తున్నారని విమర్శించారు. అదానీ విషయంలో ఢిల్లీ కాంగ్రెస్, రాష్ట్ర కాంగ్రెస్ తీరు వేరుగా ఉందన్నారు.



# నల్గొండకు మేం వ్యతిరేకం కాదు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

నల్గొండకు తాము వ్యతిరేకం కాదని, నల్గొండ రైతులకు బీజేపీ అండగా ఉంటుందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళనలో పేదల ఇళ్లు కూల్చడానికి వ్యతిరేకంగా శనివారం(నవంబర్ 16) అంబర్‌పేట తులసీరామ్‌నగర్‌లో మూసీ నిద్ర కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పేదల ఇల్లు కూల్చితే మూసీ ప్రక్షాళన జరగదు. కంపెనీల కాలుష్యం రాకుండా అడ్డుకోవాలి. రివర్ బెడ్ ఎలా ఉంటుందో కూడా తెలియదు. కాలుష్యం కాకుండా ఏం చేయాలో తెలియదు. కృష్ణా నీళ్ళు తెస్తారా ? గోదావరి నీళ్ళు తెస్తారా ? ఏ విషయంలోనూ సీఎంకు క్లారిటీ లేదు. మూసీ సుందరీకరణ చేయాలి. మూసీ రిటైనింగ్ వాల్ కట్టండి. లక్షా యాభై వేల కోట్లకు అదనంగా నా జీతం ఇస్తా. అవసరం అయితే ఇంటింటికీ చందాలు వసూలు చేసి ఇస్తాం. నిజాంకు భయపడలేదు..నీకు భయపడతామా. బుల్డోజర్‌కు భయపడం.పేదలు సంతోషంగా ఇక్కడి నుంచి వెళ్తానంటే అడ్డుకోము. ఇళ్లు కూలగొట్టే పద్ధతి మంచిది కాదు. ఒక కేంద్ర మంత్రిగా..ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా చెబుతున్నా..ఇల్లు కూల్చే కార్యక్రమాన్ని విరమించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నా. వారం రోజులు ఇళ్ళల్లో పనిచేస్తే ఎంత జీతం వస్తుందో అంత మొత్తం మూసీ ప్రక్షాళనకు పేదలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడే భాష పద్ధతిగా లేదు.మూసీ పక్కన మట్టి పోస్తూ అక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి. వైఎస్సార్ ఉన్నప్పుడే ఇక్కడ రోడ్లు వేశాం.వైఎస్సార్ ఉన్నప్పుడే ఇక్కడ ఇంగ్లీష్ మీడియా స్కూల్ కట్టాం. వైఎస్సార్ ఉన్నప్పుడే అంబర్ పేటలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.పేద ప్రజలను రెచ్చగొట్టాలని లేదు. ముఖ్యమంత్రిని విమర్శించాలని లేదు. రాజకీయంగా చూడవద్దు.. ప్రజల తరఫున.. ప్రజల కోసం.. ప్రజలు చేస్తున్న ఉద్యమం ఇది.ప్రజలు చేస్తున్న కార్యక్రమంలో బీజేపీ పాల్గొన్నది. ఎంత మందిని జైల్లో వేస్తావో.. ఎంత మందిని తొక్కిస్తావో చూద్దాం. ప్రతి అడ్డమైనవాడు విమర్శలు చేస్తున్నారు..ప్రజల కోసం భరిస్తాం'అని కిషన్‌రెడ్డి అన్నారు.



# కేసీఆర్ సూచనతోనే కిషన్‌రెడ్డి అధ్యక్షుడయ్యారు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనతోనే కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని దక్కించుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్ సూచనతోనే మూసీ నిద్రకు సిద్ధమయ్యారని విమర్శించారు. కిషన్ రెడ్డి డీఎన్ఏ పరీక్ష చేయించుకోవాలని ఎద్దేవా చేశారు. ఆయన అసలు తెలంగాణ బిడ్డేనా? తెలంగాణ బిల్లు ఎలా పాస్ అయిందో మీకు తెలియదా? కలెక్టర్‌ను కొట్టిన వారిని సమర్థిస్తున్న మీరు కేంద్రమంత్రి పదవికి అర్హులేనా? అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కలెక్టర్‌పై దాడి ఘటనను సమర్థించడమేమిటని ప్రశ్నించారు. ఈ దాడి ఘటనపై బీజేపీ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి ఎంపీగా, కేంద్రమంత్రిగా ఏం చేశారో చెప్పాలన్నారు. దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. మూసీ పరీవాహక ప్రాంతంలో శనివారం బీజేపీ చేస్తున్న 'మూసీ నిద్ర'పైనా పొన్నం ప్రభాకర్ స్పందించారు. బీజేపీ నేతలు మూసీ వద్ద రేపు నిద్రలేచిన తర్వాత అక్కడి వాస్తవాలను ప్రజలకు చెప్పాలని సూచించారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు మొద్దు నిద్ర నుంచి లేవాలన్నారు. నిధులు తేలేని బీజేపీ నేతలు మూసీ వద్దకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. మూసీ కాల్వ వాసన చూసిన తర్వాత అయినా వారు దైవసాక్షిగా నిజాలు చెబుతారని భావిస్తున్నానన్నారు.



# వచ్చే ఎన్నికల్లోగా బీఆర్ఎస్ చాప్టర్ క్లోజ్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేకపోయిందని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. పదేళ్లలో తెలంగాణలో అభివృద్ధి జరగలేదని, కేవలం దోపిడీనే జరిగిందన్నారు. గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలనను అందిస్తున్నామన్నారు. ఈ మేరకు హనుమకొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. 'సామాజిక మాధ్యమాల్లో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు. ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించడంలో భారాస పూర్తిగా విఫలమైంది. అధికారం కోల్పోయామనే అసహనంతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి భారాస ఉండదు. పదేళ్లలో భారాస ఇచ్చిన ఉద్యోగాల కన్నా ఏడాది వ్యవధిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది. మిగతా రాష్ట్రాల్లోనూ తెలంగాణ తరహా పథకాలు కావాలని అడుగుతున్నారు. కులగణనతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ నిలుస్తోంది. సంక్షేమం, అభివృద్ధిలో భారాస నేతలతో చర్చకు సిద్ధం. అన్ని రకాలుగా ప్రజలను మెప్పించాం. అందుకే విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నాం. వరంగల్ విజయోత్సవ సభకు 'ఇందిరా మహిళా శక్తి సభ'గా నామకరణం చేశాం'' అని తెలిపారు.





# ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు లగచర్ల బాధితుల ఫిర్యాదు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను లగచర్ల దాడి కేసు బాధితలు శనివారం కలిశారు. పోలీసుల దాడిపై కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులు తమ పట్ల దౌర్జన్యకరంగా ప్రవర్తించారని బాధితులు ఫిర్యాదు చేశారు. కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ఫార్మా కంపెనీకి మేం వ్యతిరేకం కాదన్నారు. రైతుల ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కలెక్టర్‌పై దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. త్వరలో లగచర్ల గ్రామంలో పర్యటిస్తామని అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులను విచారిస్తామమని కమిషన్ చైర్మన్ తెలిపారు. దోషులను కమిషన్ వదిలిపెట్టదని.. ఎస్సీ ఎస్టీలకు అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కాగా, కలెక్టర్‌పై దాడి కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. లగచర్ల దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. అలాగే, పలువురు లగచర్ల గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పీఎస్‌కు తరలించారు. ఎనిమిది మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారిని కోర్టులో హాజరుపరచనున్నారు.

# రేవంత్‌రెడ్డిది తుగ్లక్ పాలన

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

రేవంత్‌రెడ్డి తుగ్లక్ పరిపాలనలో పేదలకు హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్, ఉరివేసుకొని చనిపోయే పరిస్థితి వచ్చిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ చేపట్టిన మూసీ ఇండ్ల బాధితులకు రక్షణగా ఒక్కరోజు నిద్ర కార్యక్రమంలో భాగంగా చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి మారుతి నగర్ లో ఆయన నివాసితులతో సమావేశమై వారిని ఉద్దేశించి మాట్లాడారు. "రేవంత్ రెడ్డి నీకు నడమంత్రాన ఈ పదవి వచ్చింది. వాళ్ళు తప్పు చేస్తే వారిని ఓడగొట్టాలని కసితో నీకు ఓట్లు వేశారు. కానీ సంవత్సర కాలంగా ప్రశాంతత లేకుండా చేశావు. పేదల బ్రతుకుల్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తున్నావు". మొసలి కన్నీరు కారుస్తున్నావని విమర్శించారు. 'ఆయన ప్రేమ మూసీ పక్కన ఉన్న ప్రజల మీదనో, నల్గొండ ప్రజానీకం మీదనో కాదు ఆయన ప్రేమ బిల్డర్లకు భూములు కట్టబెట్టే ప్రేమగా అభివర్ణించారు. ఆయనకు కనిపిస్తుంది తెలంగాణ ప్రజలు కాదు. వేల కోట్ల రూపాయలు ఢిల్లీకి పంపించేందుకు తెలంగాణను దోచుకుని కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల కోసం డబ్బులు పంపిస్తూ తెలంగాణ ప్రజల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు. మీరు పాదయాత్రలు చేసి రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే ప్రయత్నం చేస్తే కేసీఆర్ కి పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడన్నారు. మొన్ననే డిపిఆర్ కి డబ్బులు విడుదల చేశాము డీపీఆర్ రావడానికి 18 నెలల టైం పడుతుందన్నావు మరి డిపిఆర్ తయారు కానప్పుడు ఏ ధైర్యంతో పనిగిరి కాలనీలో ఆర్ బి ఎక్స్ అని మార్కింగ్ చేశారని నిలదీశారు. మీరు పెట్టిన హింసకు తాళలేక లక్ష్మమ్మ అనే మహిళ హార్ట్ ఎటాక్ తో హాస్పిటల్ లో అడ్మిట్ అయిందని, నాగిరెడ్డి అనే వ్యక్తికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందన్నారు. కూకట్పల్లి నల్లచెరువులో బుచ్చమ్మ అనే మహిళ పిల్లలకు పంచిన ఆస్తి పోతుందనే ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకుందన్నారు. కెమికల్ ఫ్యాక్టరీ వ్యర్థాలు, డ్రైనేజీ కలిసి మూసీ కంపుగా తయారయిందని ముందు అవి రాకుండా చేయాలి కదా అవి చేయకుండా ఇళ్లను కూలగొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రికి ఏం పిచ్చి పట్టింది మా వెంట ఎందుకు పడుతున్నారని ప్రజలు అనుకుంటున్నారని, చైతన్యపురికో, రామంతపూర్ కి రావడానికి రేవంత్ రెడ్డికి ముఖం లేదని నల్గొండ వెళ్లి అక్కడ ప్రజల్ని రెచ్చగొడుతున్నారని తెలిపారు. ఉద్యోగులకు జీతాలు లేవు, మధ్యాహ్న భోజనానికి డబ్బులు లేవు కానీ లక్షన్నర కోట్లు ఎక్కడివి.. ఈ మతలబు ఏంటన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే దమ్ము లేదు కాబట్టి వాటిని పక్కదోవ పట్టించడానికి మూసీ ప్రక్షాళన తెరమీదకు తెచ్చారని పేర్కొన్నారు.



# గ్రూప్-3 పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

తెలంగాణలో గ్రూప్3 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులకు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ పలు కీలక సూచనలు చేశారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 102 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. ఒరిజినల్ ఐడీతో పరీక్షకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 9.30కి ప్రారంభమయ్యే పేపర్1కు అభ్యర్థులు 8.30 గంటల కల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మధ్యాహ్నం పరీక్షలకు 1.30 గంటలలోగా పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇప్పటికే టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని తెలిపింది. తొలిరోజు పేపర్1 పరీక్షకు తీసుకొచ్చిన హాల్‌టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని పేర్కొంది. నియామక ప్రక్రియ ముగిసేవరకు ప్రశ్నపత్రాలు, హాల్‌టికెట్లను భద్రంగా పెట్టుకోవాలని కమిషన్ సూచించింది.





రానున్న కరీంనగర్ ,ఆదిలాబాద్ ,నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి కి అన్ని వర్గాల నుండి మద్దతు లభిస్తుంది... ఇప్పటికే నాలుగు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో ఉన్న పట్టభద్రులను నిరుద్యోగులను ఉపాధ్యాయులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలంటూ విస్తృతంగా పర్యటించారు...అన్ని వర్గాల నుండి సానుకూలంగా స్పందన వస్తుంది... ఇప్పటికే ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించారు... తన అనుచరులు టీములుగా విడిపోయి నాలుగుఉమ్మడి జిల్లాలను చుట్టేసి ఓటరు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.



# నరేందర్ రెడ్డి వైపు పట్టభద్రుల చూపు

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారానికి విశేష స్పందన..

**ప్రచారంలో దూసుకెళ్తున్న అల్ఫోర్స్ అధినేత**

**అడుగడుగునా మద్దతు ప్రకటించిస్తున్న పట్టభద్రులు , ఉపాధ్యాయులు ,నిరుద్యోగులు**

**వాకర్స్ , ప్రైవేటు, ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కళశాలతో పాటు ,బార్ అసోసియేషన్ ,పలు సంఘాల మద్దతు కోరుతూ జనంలోకి**

**పట్టభద్రుల ఓటరు నమోదు పై ప్రత్యేక దృష్టి ..**

ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి పదవి మార్చి 29 తో ముగుస్తుందన్న విషయం తెలిసిందే . ఎమ్మెల్సీ ఎన్నికలు మరో ఆరు నెలలు ఉన్నప్పటికీ పట్టభద్రుల సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రచారంలో డాక్టర్ నరేందర్ రెడ్డి దూసుకు పోతున్నారు పోతున్నారు ...తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి .. క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది.. తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నారు.. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న డాక్టర్ వి నరేందర్ రెడ్డి పట్ల పట్టభద్రులు ఉపాధ్యాయులు నిరుద్యోగులు మొగ్గు చూపుతున్నారు..

### నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి

డబ్బులు,ఆస్తులు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రావడం లేదని రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా నిలువడానికి సేవకుడుగా పని చేసేందుకు రాజకీయంలోకి వస్తున్నట్టు తెలిపారు... గత 34 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్టత సేవలు అందించారు.. ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే డబ్బులను పట్టభద్రుల అభివృద్ధికి నిరుద్యోగ యువత కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పడుతానని ఇప్పటికే ప్రకటించారు

### మైనింగ్ యూనివర్సిటీ కోసం కృషి

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో చాలామంది నిరుద్యోగ ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలస బాట పడుతున్నారు ..రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖనిలో మైనింగ్ యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి NTPC ,RFCLలో స్థానిక యువతకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం పోరాడుతనని ఇక్కడి ఉద్యోగాల్లో 80% ఉద్యోగాలు స్థానిక యువతకు ఇప్పిచ్చే విధంగా ప్రయత్ని వెల్లడించారు..సింగరేణి ఎన్టీపీసీ ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తా అన్నారు..

### నిరుద్యోగులకు స్పెషల్ యాప్...

ఇకపోతే నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు అప్పుడే నిమగ్నం అయ్యారు వి నరేందర్ రెడ్డి. తెలంగాణాలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరిని సుశిక్షుతులుగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ రూపొందిచామని ప్రకటిచిన ఆచన వచ్చే దీపావళి పండగ రోజును ప్రత్యేకంగా యాప్ ను ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తాను ముందుకు సాగుతానని, ఎంతో శ్రమించి ఉన్నత చదువులు చదివిన వారికి శాశ్వత మార్గాన్ని చూపించేందుకు బాసటగా నిలుస్తానన్నారు. నిరుద్యోగుల కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తానని కూడా హామీ ఇచ్చారు.





### ఓటరు నమోదు కోసం మిస్డ్ కాల్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వి నరేందర్ రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. అటు నిరుద్యోగులను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు చేస్తూనే ఇటు ఓటరు నమోదు కోసం కూడా ప్రత్యేక దృష్టి సారించారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి పట్టు కోసం పావులు కదుపుతున్న తీరు సంచలనంగా మారింది. ఓటర్ల నమోదు కోసం ప్రత్యేకంగా 50 మందిని నియమించి మిస్ట్ కాల్ ఇస్తే చాలు ఓటరుగా నమోదు చేయించే బాధ్యతలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ మేరకు బుధవారం 9240021444నంబర్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వివరించిన నరేందర్ రెడ్డి పట్టభద్రులు తమ పేర్లను ఓటర్లుగా నమోదు చేయించుకునేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క గ్రాడ్యూయేట్ కూడా తమ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 4 లక్షల మందిని ఓటర్లను చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.



### పట్టభద్రుల గొంతుకనవుతా...

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని వెల్లడించారు.. నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని... నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు..నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణాలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చేలా చొరవ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న 2 గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలోనియామక నామైన ఉద్యోగులు కోరుకుంటున్న OPS పథకానికి కార్యాచరణ రూపొందించేలా కృషి చేస్తానని తెలిపారు.. విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే ధృడసంకల్పంతో ఎ మ్మె ల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

-కరీంనగర్ ప్రధాన ప్రతినిధి





### ఉమ్మడి నాలుగు జిల్లా కేంద్రంలో ఉచిత కోచింగ్ సెంటర్లు

తెలంగాణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఆంధ్రా ప్రాంతానికి వెళ్లి చదువుకోవడం కోసం పడుతున్న కష్టాలను చూసి కరీంన గర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో VNR ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత ఉచితంగా కోచింగ్ సెంటర్లను సైతం ప్రారంభిస్తానన్నారు.. ప్రైవేట్ విద్యా సంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సైతం హెల్త్ కార్డులు వచ్చేలా కృషి చేస్తానని. కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని, ఓల్డ్ పెన్షన్ స్కీం తీసుకు వచ్చేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ

### ఫీజు రియంబర్స్ మెంట్ పై..

రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంట్ చేతికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరకపోయారని వారి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని నరేందర్ రెడ్డి ప్రకటించారు. డిగ్రీ, పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు. బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావం

### కొండగట్టు జేఎన్టీయూ కాలేజీని యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

ఉత్తర తెలంగాణకు తలమానికంగా ఉన్న కొండగట్టు జేఎన్టీయూ ను యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వ దిష్టి తీసుకెళ్తానని అన్నారు.. ఎమ్మెల్యేలు పలువురు ప్రజా ప్రతినిధులు గత ప్రభుత్వంలో చాలాసార్లు జేఎన్టీయూ ను విశ్వవిద్యాలయంగా చేయాలని వినేతులు సమర్పించారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఈ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు







# చెట్టు కి ఉరి వేసుకుని వక్తి ఆత్మహత్య

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం లోని అలుగునూరు శివారులో గల కాకతీయ కెనాల్ సమీపంలో చెట్టు కి ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు అతడు మరణించిన విషయాన్ని స్థానికులు గమనించి శనివారం పోలీసులకు తెలుపడం తో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతన్ని కిందకు దించి జేబులో ఉన్న సూసైడ్ నోట్ నీ చూడగా అతడు ఆటో నడుపుకుంటూ జీవిస్తాడని మంచిర్యాల జిల్లాకు చెందిన జగదీష్ గా గుర్తించి ఇతని చావుకి ఫైనాన్స్ వాళ్ళ వేధింపులే కారణమని పోలీసులు తెలిపారు

# గుండెపోటుతో రాజన్న దర్శనానికి వచ్చిన వాహన డ్రైవర్ మృతి..

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం నుండి రాజన్న దర్శనానికి వచ్చిన ఓ కుటుంబ సభ్యులను తీసుకొచ్చిన డ్రైవర్ సూరయ్య రాత్రి సమయంలో యాత్రికులతో పాటు భోజనం ఆరగించి దేవాలయ పార్కింగ్ ప్లేస్ లో పార్క్ చేసిన వాహనంలో పడుకుంటాను అని వెళ్లాడనీ తెలిపారు. దర్శనం అనంతరం భక్తులు ఎంత ఫోన్ చేసినా డ్రైవర్ ఫోను లిఫ్ట్ చేయక పోవడంతో వాహనాన్ని వెతుక్కుంటూ వచ్చిన భక్తులకు డ్రైవర్ విగత జీవిగా కనబడ్డాడు. స్థానికులు, భక్తులు పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వేములవాడలో పెస్టిసైడ్ దుకాణ షాప్ యజమానుల తో సీఐ వీరప్రసాద్ సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ టౌన్ పరిధిలోని పెస్టిసైడ్స్ సంబంధించిన దుకాణాల యజమానులతో ఇవాళ పోలీస్ స్టేషన్లో మీటింగ్ నిర్వహించారు. వారితో అనధికారికంగా ఎవరికి కూడా ఎలాంటి దృవీకరణ కార్డులు లేకుండా ఎలాంటి పెస్టిసైడ్స్, హెర్బిసైడ్స్ మరియు ఎలాంటి హానికరమైనటువంటివైన అమ్మకూడదని వారికి తెలపడం జరిగింది. ఇలాగ ఎవరైనా చేస్తే వారిపైన చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ తెలిపారు

# మార్కెట్ తో పోటీపడాలి.. వృద్ధిలోకి రావాలి

- 66 లక్షల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ ఇస్తున్నాము..
- నెరవేరిన 30 ఏండ్ల యార్న్ బ్యాంక్ కల
- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములతో సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామాయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీ పడాలి.. మరింత వృద్ధిలోకి రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో యజమానులు, ఆసాములతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామాయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టెస్కో జీఎం అశోక్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్వీ ఎం కు సంబంధించి 66 లక్షల మీటర్ల క్లాత్ ఆర్డర్ ఇవ్వనున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలకు కావాల్సిన క్లాత్ ఆర్డర్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. మహిళా సంఘాల బాధ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇవ్వనున్నమని తెలిపారు. వీటికి సంబంధించిన డిజైన్లు పూర్తి అయ్యాయని, త్వరలో వాటికి అవసరమైన ఆర్డర్లు ఇస్తానని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలోసిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం యార్న్ బ్యాంక్ ఏర్పాటుకు రూ. 50 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. 80 శాతం క్రెడిట్ పై యార్న్ అందజేస్తామని, టెస్కో ఆద్వర్యంలో క్లాత్ సేకరిస్తామని తెలిపారు. కాటన్ వస్త్ర పరిశ్రమకు సహకారం అందిస్తామని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. విద్యుత్ సబ్సిడీ అంశం కూడా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి తో చర్చిస్తామని ప్రకటించారు. సిరిసిల్లలో నిలిచిపోయిన పద్మశాలి భవనం పూర్తి చేసే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేశారు. అన్ని పనులు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు.

**మనోధైర్యంతో ముందుకుసాగాలి**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన కార్మికులు మనోధైర్యంతో ముందుకుసాగాలని విప్ పేర్కొన్నారు. పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు.

**ఈ నెల 20 వ తేదీన సీఎం రాక**

ఈ నెల 20 వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో సభ ఉంటుందని తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, పలు పనులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

**ఆధునికత వైపు వెళ్లాలి**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ లో వస్తున్న ఆధునికత వైపు ముందుకు వెళ్లాలని చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 6 నెలల వరకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. మిగితా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ లో ఉపాధి పొందేలా ఆలోచన చేయాలని కోరారు. త్వరలో హోల్ సేల్ వ్యాపారులతో మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. వారికి అవసరమైన క్లాత్ విషయమై చర్చిస్తామని ప్రకటించారు. యార్న్ బ్యాంక్ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వస్త్ర పరిశ్రమకు చెందిన రూ. 150 నుంచి 200 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేశామని, యార్న్ సబ్సిడీ కూడా విడుదల చేస్తున్నామని వివరించారు. మిగితా అన్ని సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, టెస్కో జీఎం అశోక్ రావు, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధికారులతో కలిసి సీఎం పర్యటన ఏర్పాటను పరిశీలించిన ఆది శ్రీనివాస్

**సీఎం పర్యటన సందర్భంగా వేములవాడలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**



వేములవాడ పట్టణంలో గుడి చెరువు ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలన చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ, జౌళి శాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్, టూరిజం శాఖ ఎండి హనుమంతు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్. హెలిపాడ్, సభ ప్రాంగణం,పార్కింగ్ ఏర్పాట్లు ను పరిశీలించారు.రాన్న క్షేత్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర అభివృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.సీఎంతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు రానున్నారు.నూలు డిపో ఏర్పాటు నేతన్నల చిరకాల కోరిక..సీఎం రాకతో నేతన్నల 30ఏండ్ల కల నెరవేర నుంది.శృంగేరి పీఠం వారి ఆదేశాల మేరకు బ్రాహ్మణుత్సవములచే రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నాం.రాజన్న భక్తులకు సులువుగా శీఘ్రమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. ఆనాడు పి.సి.సి అధ్యక్షుడి హోదాలో వచ్చిన రేవంత్ రెడ్డి నేడు సీఎం హోదాలో ఆలయానికి వచ్చి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని స్వామివారిని వేడుకుంటారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల ప్రకటించిన బడ్జెట్లో రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.50కోట్లు కేటాయించడం జరిగింది..సీఎం పర్యటనలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, యారన్ డిపోతో పాటు రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారు.

సీఎం పర్యటనతో ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్న ప్రాజెక్టు పనులతో పాటు శ్రీపాద ప్రాజెక్టు పనులకు అడుగులు పడనున్నాయి.సీఎం పర్యటనకు సంబంధించి సభ వేదిక, హెలిప్యాడ్ వంటి ఏర్పాట్లను పరిశీలించాం.పర్యటనకు సంబంధించి అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సీఎం పర్యటనకు సంబంధించి మినిట్ టూ మినిట్ షెడ్యూల్ తయారవుతుంది ఈనెల 20వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు రాజన్న ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో సీఎం బహిరంగ సభ ఉంటుంది.రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగనున్న సీఎం సభకు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి విజయవంతం చేయాలి.వారి వెంట దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం, ఈవో వినోద్ రెడ్డి,ఇతర అధికారులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వేములవాడ పట్టణ పరిధిలో పలువురుకి మంజూరు అయిన 13 లక్షల విలువ గల 41 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని వేస్తుందని. ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురి కి ఎల్ ఓ సి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు..



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ ఆర్ ఎస్ నాయకులు

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం లోని ఎల్ ఎం డి క్యాంప్ కార్యాలయంలో శనివారం రోజు కరీంనగర్ కు చెందిన పలువురు బీ ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో బీ ఆర్ ఎస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ మజీద్ అలి, నాయకులు షైక్ గౌస్, ఎమ్ డి హుస్సేనలతో పాటు పలువురు బీ ఆర్ ఎస్ నాయకుల ఉన్నారు ఎమ్మెల్యే కవ్వం పల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు అనంతరం సుభాష్ నగర్ వద్ద చాయ్ హోటల్ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండలద్యక్షుడు మోరెపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మాచర్ల అంజయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# 24 న వీరశైవ లింగయత్ సమాజము ప్రమాణస్వీకారం

**ప్రజాభూమి ప్రతినిధి, సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగయత్ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మరియు కార్తీకమాస వనభోజనాలు ఈనెల 24న JRR ఫంక్షన్ హాల్, ఉదయం 10 గంటలకు, పోతిరెడ్డి పల్లి సంగారెడ్డి మంజీర హాస్పిటల్ దగ్గర జరుగుతాయని సమాజ పెద్దలు సి.ఎచ్ బస్వరాజు పేర్కొన్నారు. కార్తీక మాస వనభోజనాలకు వీరశైవ లింగయత్ లందరూ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయగలరని అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు వివరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, పెద్దలు నాయికోటి రామప్ప, కోశాధికారి పోలీసు సంతోష్ పాటిల్, యూత్ అధ్యక్షులు కంది మల్లికార్జున్, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఓటుతో ఇద్దరు సేవకులను పొందండి

- స్థానిక ఎమ్మెల్యేగా సుభాష్ ధోతే.. పొరుగు రాష్ట్ర సీఎంగా నేను మీ బాధ్యత తీసుకుంటా..
- చంద్రపూర్ జిల్లా రాజురా అసెంబ్లీ స్థానంలో రేవంత్ రెడ్డి గారి ఎన్నికల ప్రచారం
- రాష్ట్రాలుగా విడిపోయినా బంధుత్వాలు-అనుబంధాల పరంగా కలిసిమెలిసి ఉన్నాం
- తెలంగాణలో విజయవంతంగా అమలవుతోన్న గ్యారెంటీలు.. ఇక మహారాష్ట్రలోనూ వెలుగులు
- శివాజీ మహారాజ్, బాబా సాహెబ్, బాలా సాహెబ్ వారసులులుగా బీజేపీ బందిపోటు ముఠాను తరిమికొట్టాలని పిలుపు
- రాజురాలో సుభాష్ ధోతేను 50వేల ఓట్ల మెజారిటీతో గెలిపించేలా స్థానికుల నుంచి మాట తీసుకున్న తెలంగాణ సీఎం

**(ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి,రాజురా :**



"తెలంగాణ ప్రజలకు ఆరాధ్యులైన గౌరవ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు గతంలో ఉమ్మడి హైదరాబాద్ స్టేట్ లో ఇదే ప్రాంతం నుంచి చట్టసభకు ప్రాతినిధ్యం వహించారు. కాలక్రమంలో రాష్ట్రాలుగా విడిపోయినా విదర్భ ప్రాంతంతెలంగాణ ప్రజల మధ్య బంధుత్వాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆ అనుబంధంతోనే మీ అన్నగా నేను ఇక్కడికి వచ్చాను. హైదరాబాద్ లో మరో సోదరుడిగా మీకు అండగా నిలబడతాను.." అని మహారాష్ట్ర ప్రజలను ఆకట్టుకునేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చంద్రపూర్ జిల్లా రాజురా నియోజకవర్గంలో మహా వికాస్ అఘాడీ అభ్యర్థి సుభాష్ ధోతే తరఫున ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఒక్క ఓటు వేసి సుభాష్ ధోతేని గెలిపిస్తే ఆయనతోపాటు పొరుగు రాష్ట్ర సీఎంగా తానూ రాజురా ప్రజల బాగోగులు చూసుకునే బాధ్యత తీసుకుంటానని, ఒక్క ఓటుతో ఇద్దరు సేవకులను పొందే అవకాశాన్ని రాజురా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వానికి పెద్దమొత్తంలో పన్నులు చెల్లించే మహారాష్ట్రకు మోదీ సర్కారు తీరని అన్యాయం చేస్తోందని, కమలం పార్టీ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాల గడ్డ మహారాష్ట్ర ఏకమై నిలుస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉన్న ముంబై మహానగరంతోపాటు ఇతర పెద్ద నగరాలైన ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కోల్కతాల్లో బీజేపీకి అసలు ప్రాతినిధ్యమే లేదని గుర్తుచేశారు. వెన్నుపోటు రాజకీయాలతో విపక్ష ప్రభుత్వాలపై కుట్రలు చేసే బీజేపీని మొత్తానికే పాతిపెట్టాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లాంటి వెన్నుపోటుదారులతో క్షుద్ర రాజకీయాలు చేసే బీజేపీని తరిమికొట్టాలన్నారు. తెలంగాణలో కూడా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును తరిమికొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నదని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు విజయవంతమైనట్లే మహారాష్ట్రలోనూ మహా వికాస్ అఘాడీ ఇచ్చిన ఐదు గ్యారంటీలు రాష్ట్రంలో, ప్రత్యేకించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయమని అన్నారు. తెలంగాణలో రైతులకు రుణమాఫీ, ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు.మహారాష్ట్ర గడ్డ మహాయోధులను కన్న నేల అని, శివాజీ మహారాజ్, బాబా సాహెబ్ అంబేద్కర్, బాలా సాహెబ్ ఠాక్రే వారసులుగా, రాహుల్ గాంధీ సైనికులుగా కుట్రల పార్టీ బీజేపీతో కలబడి గెలవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజురా అసెంబ్లీ సీటులో మహా వికాస్ అగాఢీ అభ్యర్థి సుభాష్ ధోతేను 50వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సీటులో ఓటమి తప్పదని భావించిన బీజేపీ తన బీటీమ్ వ్యక్తులను ఇండిపెండెంట్లుగా బరిలోకి దింపిదని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు.

# ప్రమాదవశాత్తు10 క్వింటాళ్ల పత్తి దగ్ధం



**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు బిగుల్ల రాజయ్య తన సొంత వ్యవసాయ క్షేత్రంలో పత్తి ,వరి పంటలు సాగు చేయగా పత్తి ఏరి ఇంటి ముందు గల రేకుల షెడ్డులో ఉంచగా శనివారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని దగ్ధం అయ్యింది.గమనించిన కుటుంబ సభ్యులు,స్థానికుల సహాయంతో మంటలను ఆర్పివేశారు.ఘటనలో సుమారు 10 క్వింటాళ్ల పత్తి దగ్ధం అయినట్టు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో చెప్యాల భాగ్య గుండెపోటుతో మరణించగా, బీజేపీ నాయకులు,వారి కుటుంబాన్ని చెప్యాల రాజేశం ను కలిసి పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, బీజేవైఎం మండల అధ్యక్షుడు తూము రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, బీజేవైఎం నాయకులు బోయిని హరీష్, కొంకటి గణేష్, తదితరులు కలరు.

# అర్హులైన ప్రతి గీత కార్మికుడికి మోపెడ్ లు ప్రభుత్వం పంపిణీ చేయాలి

- తాడిచెట్టుపై నుండి పడి మృతి చెందిన కుటుంబాలకు 10లక్షలు ఇవ్వాలి..
- కాటమయ్య రక్షణ కవచం కిట్లను జాగ్రత్తగా వాడాలి..
- విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

అర్హులైన ప్రతి గీత కార్మికుడికి మోపెడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో పడాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క కల్లుగీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కవచం కిట్లు అందజేయాలని కోరారు.అన్ని గ్రామాల్లోని కల్లుగీత కార్మికులను గుర్తించి కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీలో జాప్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన అందజేయాలని వారు కోరారు. అన్ని గ్రామాల్లో కాటమయ్య రక్షణ కవచం వాడే పద్ధతి పై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.తాడిచెట్టు పై నుండి పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన కల్లుగీత కార్మికులకు 10లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో చాలామంది భాదిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా అందలేదని వెంటనే పాత బకాయిలను విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి అందులో తాటి ఈత వనాలను ఏర్పాటు చేయాలని, అందుకు బోర్లు వేసేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని శ్రీనివాస్ కోరారు. కాటమయ్య రక్షణ కవచాల కిట్లను తీసుకున్న కల్లుగీత కార్మికులు అందరూ వినియోగించాలని ఎవరు నిర్లక్ష్యంగా వదిలివేయవద్దని శ్రీనివాస్ చెప్పారు.





## ఆకట్టుకున్న విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాభూమి ప్రతినిధి, ఇల్లంతకుంట, రాజన్న సిరిసిల్ల జిల్లా:**

మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో ప్రపంచ సైన్స్ డే పురస్కరించుకుని విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని వారి నైపుణ్యాలను కనబరిచారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ చంద్ర, ఆదర్శ పాఠశాల రహీంఖాన్ పేట ఉపాధ్యాయులు గుడెల్లి అంజన్న న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వమే పరిశోధనలకు పునాది అని రోజువారి జీవితం ప్రతి ఒక్కరికి సైన్స్ తో ముడిపడి ఉందన్నారు శాస్త్రీయ పరిశోధనలో సృజనాత్మకత కలిగి, నూతన ఆవిష్కరణలు బాల శాస్త్రవేత్తలు నుంచే ప్రారంభమవుతాయన్నారు. కాగా పాఠ్యాంశాల్లోని విషయాలే కాకుండా నూతన అంశాలతో కొత్తదనం ఉండేలా ప్రయోగాలను ప్రదర్శించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి సైన్స్ పట్ల ఆసక్తి కల్పించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను తొలిగించి మానవ సంక్షేమానికి విజ్ఞానశాస్త్రం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థుల సృజనాత్మకను, మేధా సంపత్తి వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని విద్యార్థులలో సాంకేతిక నైపుణ్య ఆలోచనలను పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘనీ, బిజూ, మహేందర్ , ఎబిన్, రాజేందర్ , ఆర్గిల్ లతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ కొనుగోలు సరళిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొనుగోళ్ళను వేగవంతం చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధరను పొందలన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిలేని శ్రీనివాస్ రెడ్డి తన స్వగృహంలో సత్యనారాయణ వ్రతం చేపట్టగా, పూజలో పాల్గొన్నారు.వీరితో మార్కెట్ చైర్మన్ పులిక్రిష్ణ,డిప్యూటీ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ ప్రసాద్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెటింగ్ సెక్రటరీ వెంకటయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,అక్కరవేణి పోచయ్య,ఏఎంసి డైరెక్టర్లు పుల్ల పోచయ్య,మచ్చ కుమార్ గారు,బండిపెల్లి రాజు,ఎర్రల రాజు, లింగాల శ్రీనివాస్,జెల్ల ప్రభాకర్,బోనగం రమేష్,శానాగొండ శరత్,అమరాజు నవీన్, తదితరులు పాల్గొన్నారు

# డీసీసీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కుటుంబాలకు వెలిచాల రాజేందర్ రావు పరామర్శ

**ప్రజాభూమి ప్రతినిధి కరీంనగర్:**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు కే హనుమంతరావు అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శనివారం పరామర్శించారు. కరీంనగర్ లోని హనుమంతరావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. హనుమంతరావు మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హనుమంతరావు డీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎంతో మంచి పేరు సంపాదించారని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు పట్ల ఆయన ఎంతో అభిమానం చూపించేవారని గుర్తు చేశారు.

అలాగే కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ లో సీనియర్ జర్నలిస్టు, వీ6 వెలుగు నెట్వర్క్ ఇన్చార్జి, బ్యూరో చీఫ్ చిల్ల మల్లేశంను వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. మల్లేశం తండ్రి లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాజేందర్ రావు అల్గునూర్ లోని వారి నివాసానికి వెళ్లి చిల్ల మల్లేశంను పరామర్శించారు. లక్ష్మయ్య మృతి గల కారణాలను మల్లేశంను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మయ్య మృతదేహం వద్ద వెలిచాల రాజేందర్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు నివాళులర్పించారు. రాజేందర్ రావ్ వెంట కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గోపు మల్లారెడ్డి, కాల్వ మల్లేశం, కంది లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.





## ఎమ్మార్పీఎస్ లక్ష్మీపూర్ గ్రామశాఖ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకఅధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ,మండల,జిల్లా కమిటీల నిర్మాణంలో భాగంగా లక్ష్మీపూర్ గ్రామంలో మండల ఇంచార్జ్ చింతకింది పర్శరాములు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ని ఏర్పాటు చేశారు. గ్రామశాఖ అధ్యక్షులు గా బోనగిరి మల్లేశం,ఉపాధ్యక్షులు బోనగిరి శంకర్,తాడిచేట్టురాజయ్య,ప్రధాన కార్యదర్శి బోనగిరి ప్రభాకర్,కార్యదర్శి లింగాల శ్రీకాంత్,ప్రచార కార్యదర్శి బోనగిరి దినేష్,కోశాధికారి బోనగిరి శంకర్,కార్యవర్గ సభ్యులు బోనగిరి తిరుపతి,సురేష్,లక్ష్మయ్య,శంకరయ్య,దుర్గయ్య, పెద్దోళ్ల రాజయ్య,తడిచేట్టు. కొమురయ్య,సలహాదారులు మాంకాల శంకర్,బోనగిరి లక్ష్మయ్య లను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.చింతకింది పర్శరాములు మాట్లాడుతూ మనజాతి హక్కులకై వర్గీకరణ అమలు ఐయేంతవరకు ప్రభుత్వం పై మనం అందరం మందకృష్ణ మాదిగ కు మద్దత్తు గా నిలబడి మరో పోరాటం కు సిద్ధం కావాలని,మన అందరి బాధ్యత తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల సీనియర్ నాయకులు వడ్లూరి పర్శరాములు,మాజీ సర్పంచ్ మాంకాల బాలయ్య,బోనగిరి ఆనంద్,తాడిచెట్టు భూమయ్య,బెజ్జంకి శంకర్, బర్ల శంకర్,నాయకులు బోనగిరి తిరుపతి, బోనగిరి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఈ 20న ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకుంటాం

**ఉమ్మడిజిల్లా తాజా మాజీ సర్పంచుల జేఏసీ**

**ప్రజాభూమి ప్రతినిధి ఉమ్మడి కరీంనగర్ జిల్లా:**

సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల తాజా మాజీ సర్పంచులు అందరూ కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది.రాష్ట్రప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్న, సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిన నేటికి సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం,శాంతియుతంగా చేస్తున్నటువంటి మా సర్పంచుల ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చులకనగా చూస్తూ, సర్పంచులపై కక్ష్య సాధింపు చేస్తుంది. కాబట్టి ఉమ్మడి కరీంనగర్ సర్పంచులు అందరూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,ఈనెల 25వ తారీకు సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించడం జరిగింది.సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో పర్యటించాలని, లేనిపక్షంలో 20వ తారీకు సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాజా మాజీ జేఏసీ సర్పంచులు అక్కెనపెల్లి కరుణాకర్, దుమ్మ అంజయ్య, పంజాల జగన్మోహన్ గౌడ్, శ్రీ మల్ల మేఘరాజ్, జోగు సాగర్, శ్రీనివాస్, గంప వెంకన్న, కే దామోదర్ రెడ్డి, గుంటుకు లచ్చన్న, లింగంపల్లి కరుణాకర్, మొగిలి సమ్మయ్య, లేచినేని నవీన్ రావు, రెడ్ల శ్రీనివాస్, వేముల దామోదర్, శ్రీనివాస్, గౌతం, ధర్మ రెడ్డి, మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తదితర సర్పంచులు పాల్గొన్నారు.



## అందరు చదవాలి అందరు ఎదగాలి

**ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్:**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ను శనివారం రోజున ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారియొక్క పరిస్థితులు తెలుసుకుంటూ పాఠశాల యొక్క ప్రాముఖ్యతను చదువు యొక్క ఉపయోగం వివరిస్తూ అందరు చదవాలి అందరు ఎదగాలి అని తెలిపారు చదువు పట్ల ప్రతి విద్యార్థికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు అనంతరం గ్రామ యువకులకు పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు పాఠశాల క్రీడ మైదానాన్ని పరిశీలించారు క్రీడాకారులకు పూర్తి స్థాయిలో క్రీడా మైదానాన్ని బాగు చేసి అన్ని క్రీడా సదుపాయాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో మడలాధ్యక్షుడు మోరేపల్లి రమణారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,గంకిడి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మూసి నది కి లక్షన్నర కోట్లు ఎందుకు

**సిరిసిల్లపట్టణ బిఆర్ఎస్ యూత్అధ్యక్షులు సుంకపాక మనోజ్.కుమార్.**

**ప్రజాభూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:**

పట్టణంలో ప్రెస్ క్లబ్ లోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిరిసిల్లపట్టణ బిఆర్ఎస్ యూత్అధ్యక్షులు సుంకపాక మనోజ్.కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతున్నసిరిసిల్లపట్టణ బిఆర్ఎస్ యూత్అధ్యక్షులు 2,400 కిలో మీటర్ల ఉన్న గంగా నది కి మేదీ.ప్రభుత్వం 40,000 కోట్లు ఖర్చు చేస్తే, కేవలం 55 కిలోమీటర్లు ఉన్న మూసి నది కి లక్షన్నర కోట్లు. ఎందుకు అని. ప్రశ్నిస్తున్న.సుంకపాక మనోజ్ కుమార్ ఈ సందర్భంగా,సిరిసిల్లపట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్అధ్యక్షులు. మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనబాత్ కరోడోమే కామ్ పకోడోమే అన్నట్టుగాఉందని ఎద్దేవా చేశారు. పాలమూరు జిల్లా లో. రైతులు ఏ విధంగా తిరగ బడ్డారో రాబోయేరోజుల్లో రాష్ట్రం మొత్తం ఇదే పరిస్థితివస్తుందన్నారు. కాంగ్రెస్ పాలన వలన ప్రజలు విసుగెత్తి పోయారని, అసలు రాష్ట్రం లో పాలన

ఉందా లేదా అన్న పరిస్థితి నెలకొందన్నారు.

గతంలో పాలమూరు ప్రజలు బ్రతకడానికి వలస వెళ్ళేవారని, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వినియోగించుకుంటూ,వ్యవసాయం చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్ళీ వలసలు వెళ్లే పరిస్థితి కనిపిస్తుందన్నారు.గతంలో తెలుగు రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్,తెలుగు రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్, టీడీపీలేనని వారి వైఫల్యం వల్లనే నూటికి నూరుశాతం 'మూసి' కలుషితం అయ్యిందని పేర్కొన్నారు.2005 ఆగష్టు లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి హెచ్ ఎం సి ద్వారా జి హెచ్ఎంసి 32కోట్లతో 30 నెలల్లో 'మూసి'ని శుద్ధి చేయాలనీ పనులు ప్రారంభించి ఆచరణ లో విఫలం అయ్యింది నిజం కాదా అని ప్రశ్నించారు.గత ఎన్నికల ముందు ప్రభుత్వం 13,400 కోట్ల తో మూసి మురుగుని శుద్ధి చేయాలనీ కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని, దురదృష్టం కొద్దీ బిఆర్ఎస్ ఓడిపోయిందని అన్నారు. 2,400 కిలో మీటర్లు ఉన్న గంగా నది కి మోదీ ప్రభుత్వం 40,000 కోట్లు ఖర్చు చేస్తే, కేవలం 55 కిలోమీటర్లు ఉన్న మూసి నది కి లక్షన్నర కోట్లు అవసరమా అని ప్రశ్నించారు.?హైదరాబాద్ ప్రాంతంలో 1980 నుండి చెరువుల కబ్జాలు ప్రారంభమైయ్యాయని, మరి అప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉన్నదో ప్రజలు ఆలోచించాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మెట్ట రాజు, మునీర్, కత్తెర వరుణ్ కుమార్, మన్సూర్, ఇమ్రాన్, షకీల్ సోను పాల్గొన్నారు.






## జర్నలిస్ట్ ముఖేష్ కు సన్మానం

పత్రిక దినోత్సవం సందర్బంగా ప్రజాభూమి వేములవాడ రూరల్ రిపోర్టర్ మడికొండ ముఖేష్ ను వట్టెంల , నూకల మర్రి గ్రామాల యువకులు ఎన్నిల అరుణ్ కుమార్ మిత్రబృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వార్త సేకరణలో నిరంతరం పరుగెడుతూ సమాజాన్ని మేల్కొలుపుతూ, అన్యాయాలు, అక్రమాలను వెలికితీసి , ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ నిరంతరం అలుపెరుగని కృషి చేస్తున్నారని అన్నారు. -ప్రజాభూమి, వేములవాడ రూరల్:

# మురిపించిన కుర్రాళ్లు..



సౌతాఫ్రికాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను టీమిండియా 31తో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికా గడ్డపై కుర్రాళ్లతో కూడిన భారత జట్టు అసాధారణ ఆటతో అదరగొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించి బలమైన సఫారీ టీమ్‌ను చిత్తు చేసింది. టీమిండియా విజయంలో హైదరాబాదీ కుర్రాడు తిలక్ వర్మ కీలక పాత్ర పోషించాడు. కేరళ స్టార్ సంజు శాంసన్ కూడా భారత్‌కు సిరీస్ అందించడంలో తనవంతు సహకారం అందించాడు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి అద్భుత ప్రతిభను కనబరిచాడు. రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్ తదితరులు కూడా బంతితో సత్తా చాటారు. ఇలా రెండు విభాగాల్లోనూ అద్భుత ప్రతిభతో అలరించిన టీమిండియా తన ఖాతాలో మరో సిరీస్‌ను జత చేసుకుంది.

**సంజు అదరహో..**

ఈ సిరీస్‌లో ఓపెనర్‌గా దిగిన సంజు శాంసన్ అద్భుత బ్యాటింగ్‌ను కనబరిచాడు. నాలుగు మ్యాచుల్లో ఏకంగా రెండు సెంచరీలు నమోదు చేశాడు. తొలి టి20లో సంజు చిరస్మరణీయ శతకాన్ని సాధించాడు. సఫారీ బౌలర్లను హడలెత్తిస్తూ విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. ఇదే క్రమంలో వరుసగా రెండు మ్యాచుల్లో సెంచరీ సాధించిన అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతకుముందు బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ సంజు సెంచరీ సాధించాడు. అయితే రెండు, మూడు టి20లలో సంజు నిరాశ పరిచాడు. ఈ మ్యాచుల్లో అతను ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. వరుసగా రెండు సార్లు డకౌటయ్యాడు. కానీ కీలకమైన నాలుగో మ్యాచ్‌లో మళ్లీ చెలరేగిపోయాడు. ఈసారి తన మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. సఫారీ బౌలర్లపై ఎదురుదాడి చేస్తూ కళ్లు చెదిరే శతకాన్ని సాధించాడు. అతన్ని కట్టడి చేసేందుకు ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తిలక్‌వర్మ అండతో ఈ మ్యాచ్‌లో పరుగుల వరద పారించాడు. అంతేగాక టి20 ఫార్మాట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో మూడు సెంచరీలు సాధించి నయా రికార్డును నెలకొల్పాడు. అయితే కొడితే సెంచరీ లేకుంటే సున్నా అనే అపవాదును సంజు మూటగట్టుకున్నాడు. రానున్న సిరీస్‌లలో ఇలా కాకుండా ప్రతి మ్యాచ్‌లోనూ మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాల్సిన అవసరం అతనికి ఉంది. ఇక యువ ఆటగాడు అభిషేక్ శర్మ కూడా సత్తా చాటాడు. తొలి రెండు మ్యాచుల్లో అతను విఫలయ్యాడు. కానీ తర్వాత జరిగిన రెండు మ్యాచుల్లో మెరుగైన ఆటతో జట్టు యాజమాన్యం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాడు. కాగా, రింకు సింగ్, హార్దిక్ పాండ్య, కెప్టెన్ సూర్యకుమార్ తదితరులు ఆశించిన స్థాయిలో రాణించకపోవడం కాస్త ఆందోళన కలిగించే అంశంగా చెప్పాలి. బౌలింగ్‌లో మాత్రం భారత్ అసాధారణంగా రాణించింది. అర్ష్‌దీప్ బౌలింగ్ విభాగాన్ని ముందుండి నడిపించాడు, హార్దిక్ కూడా ప్రతి మ్యాచ్‌లో సత్తా చాటాడు. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, రవిబిష్ణోయ్‌లు కూడా అద్భుత ప్రతిభను కనబరిచారు. ఇలా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగ్గా రాణించిన భారత్ సిరీస్‌ను దక్కించుకుంది.

# అదరగొట్టిన తిలక్‌వర్మ



దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో టీమిడియా యువ సంచలనం, హైదారబాదీ స్టార్ తిలక్‌వర్మ అసాధారణ ఆటతో అదరగొట్టాడు. ఈ సిరీస్‌లో తిలక్ అత్యంత నిలకడైన బ్యాటింగ్‌తో అలరించాడు. చివరగా జరిగిన రెండు టి20 మ్యాచుల్లో సెంచరీలు సాధించి నయా చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో టి20లలో వరుసగా రెండు శతకాలు సాధించిన క్రికెటర్‌గా సంజు శాంసన్ సరసన నిలిచాడు. సెంచూరియన్, జోహెన్నస్‌బర్గ్ వేదికలుగా జరిగిన మ్యాచుల్లో తిలక్ పెను విధ్వంసం సృష్టించాడు. సౌతాఫ్రికా బౌలర్లను ఊచకోత కోస్తూ పరుగుల వరద పారించాడు. అతన్ని కట్టడి చేయడంలో సఫారీ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. వరుస ఫోర్లు, సిక్సర్లతో తిలక్ సునామీ ఇన్నింగ్స్ ఆడాడు. అతని బ్యాటింగ్‌తో ఆతిథ్య జట్టు బౌలర్లు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు. బంతి ఏ దశలో వేసినా ఫోరు లేదా సిక్స్‌గా మలుస్తూ తిలక్ సాగించిన బ్యాటింగ్ విన్యాసాన్ని ఎంత పొగిడినా తక్కువే. ఇప్పటి వరకు అంతంత మాత్రం బ్యాటింగ్‌తో ప్రస్థానం కొనసాగించిన తిలక్‌వర్మ ఈ సిరీస్ కొత్త దిశను చూపించిందనే చెప్పాలి. రానున్న రోజుల్లో తిలక్ టీమిండియాలో స్థానాన్ని ఖాయం చేసుకునేందుకు ఈ ఇన్నింగ్స్‌లు దోహదం చేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. బౌన్స్‌కు సహకరించే సఫారీ పిచ్‌లపై వరుసగా రెండు సెంచరీలు సాధించడం అనుకున్నంత తేలికేం కాదు. అయితే తిలక్‌వర్మ మాత్రం దీన్ని ఆచరణలో చేసి చూపించాడు. అసాధారణ బ్యాటింగ్‌తో టీమిండియాకు చిరస్మరణీయ విజయాలు సాధించి పెట్టాడు. అతని ప్రతిభకు గుర్తింపుగా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు కూడా వరించింది. రానున్న రోజుల్లో తిలక్‌వర్మ టీమిండియాకు కీలకంగా మారుతాడని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భారత్‌కు లభించిన ప్రతిభావంతులైన ఆటగాళ్లలో తిలకవర్మది ప్రత్యేక స్థానమని చెప్పక తప్పదు.



## గిల్ వేలు విరిగింది

దిల్లీ: ప్రతిష్టాత్మక బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ముంగిట టీమ్‌ఇండియాను గాయాల బాధ వెంటాడుతోంది. ఇప్పటికే ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా మోచేతికి దెబ్బ తగలడంతో సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఇబ్బంది పడుతుండగా.. ఇప్పుడు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఎడమ చేతి బొటన వేలికి గాయమైంది. శనివారం జట్టులోని ఆటగాళ్లతో అంతర్గత మ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్ చేస్తుండగా అతడి వేలికి బంతి బలంగా తాకింది. గిల్ వెంటనే మ్యాచ్ నుంచి వెళ్లిపోయాడు. అతడి వేలిలో చీలిక వచ్చినట్లు స్కానింగ్‌లో తేలిందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.తొలి టెస్టు ఆరంభానికి ఇంకో అయిదు రోజులే సమయం ఉన్న నేపథ్యంలో ఆ సమయానికి గిల్ కోలుకోవడం కష్టమే. కాబట్టి అతను ఈ మ్యాచ్‌కు దాదాపుగా దూరమైనట్లే. మరోవైపు మోచేతికి దెబ్బ తాకడంతో శుక్రవారం మైదానాన్ని వీడిన కేఎల్ రాహుల్.. తర్వాతి రోజు కూడా అందుబాటులోకి రాలేదు. రాహుల్ గాయం ప్రమాదకరమైందేమీ కాదని, ముందు జాగ్రత్తగా అతణ్ని ఆటకు దూరం పెట్టారని సమాచారం. గిల్ మాత్రం తొలి టెస్టులో ఆడడం కష్టమని, తన స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ జట్టులోకి రావచ్చని తెలుస్తోంది.

## తలైవాస్ 4 ఓటముల తర్వాత

నోయిడా: ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో తమిళ్ తలైవాస్ వరుసగా నాలుగు ఓటముల తర్వాత ఓ విజయాన్ని అందుకుంది. శనివారం మ్యాచ్‌లో ఆ జట్టు 4631 తేడాతో బెంగాల్ వారియర్స్‌పై పైచేయి సాధించి తిరిగి గెలుపు బాట పట్టింది. విశాల్ (12) రైడింగ్‌లో, అమిర్ (7) ట్యాక్లింగ్‌లో సత్తా చాటి జట్టును విజయతీరాలకు చేర్చారు. బెంగాల్ తరపున విశ్వాస్ (9), నితిన్ కుమార్ (8) రాణించారు. మ్యాచ్‌లో తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. రెండు జట్లు పాయింట్ల వేటలో పోటాపోటీగా తలపడ్డాయి. కానీ ప్రత్యర్థిని ఒకసారి ఆలౌట్ చేయడంతో ప్రయోజనం పొందిన తలైవాస్ 1816తో ఆధిక్యం సాధించింది. విరామం తర్వాత తలైవాస్ అద్భుతంగా పుంజుకుంది. ఆ జట్టు దూకుడు ముందు బెంగాల్ తేలిపోయింది. రెండో అర్ధభాగంలో రెండు సార్లు ఆలౌటవడంతో దెబ్బతిన్న ఆ జట్టు ఓటమి వైపు నిలిచింది. మరో మ్యాచ్‌లో దబంగ్ దిల్లీ 3525తో బెంగళూరు బుల్స్‌పై గెలిచింది.



## మెరిసిన షమి

ఇందౌర్: టీమ్‌ఇండియా సీనియర్ ఫాస్ట్‌బౌలర్ మహ్మద్ షమి.. పునరాగమనంలో అదరగొట్టాడు. నిరుడు వన్డే ప్రపంచకప్ తర్వాత గాయం కారణంగా దాదాపు ఏడాది పాటు ఆటకు దూరమైన అతను.. రంజీ ట్రోఫీలో బరిలోకి దిగి ఫామ్‌ను చాటుకున్నాడు. మధ్యప్రదేశ్‌తో ఉత్కంఠభరితంగా ముగిసిన మ్యాచ్‌లో బెంగాల్ తరపున అదరగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 338 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఎంపీ నాలుగో రోజు 326 పరుగులకు ఆలౌటైంది. షమి (3/102), షాబాజ్ అహ్మద్ (4/48), రోహిత్‌కుమార్ (2/42) ఆ జట్టును దెబ్బతీశారు. షమి తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో బెంగాల్ 228 పరుగులు చేయగా.. ఎంపీ 167కే కుప్పకూలింది. బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో 276కు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో షమి తమ్ముడు మహ్మద్ కైఫ్ కూడా ఆడాడు. అన్నలాగే అతనూ పేసరే. కైఫ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 3 వికెట్లు తీశాడు. ఈ అన్నదమ్ములు కలిసి దేశవాళీ మ్యాచ్ ఆడడం ఇదే తొలిసారి. షమి ఫిట్‌నెస్, ఫామ్ చాటుకోవడంతో ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు మెరుగయ్యాయి.



## సెమీఫైనల్లో భారత్

రాజ్‌గిర్: డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన పోరులో 30తో ఒలింపిక్ రజత పతక విజేత చైనాకు షాకిచ్చింది. సంగీత కుమారి (32వ), కెప్టెన్ సలీమా టెటె (37వ) ద్వారా భారత్ రెండు ఫీల్డ్ గోల్స్ సాధించింది. దీపిక (60వ) ఆఖరి నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచింది. టోర్నీలో వరుసగా నాలుగో విజయం సాధించిన భారత్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఆరు పాయింట్లతో చైనా రెండో స్థానానికి పడిపోయింది. భారత్ తన చివరి రౌండ్ రాబిన్ మ్యాచ్‌లో ఆదివారం జపాన్‌ను ఢీకొంటుంది. ఆరు జట్ల టోర్నమెంట్లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్లో ప్రవేశిస్తాయి.



## గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర :**

గంగాధర పీహెచ్సీ ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని ఓ.పి.డి. సేవలను అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించి ఓపి సేవలు, రక్త పరీక్షలు, ఫార్మసీ గురించి ఆరా తీశారు వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత రాణి మెడికల్ ఆఫీసర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర : .**

గంగాధర మండలంలోని మధురనగర్ లో పారిశుద్ధ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేశారు మేడిపల్లి సత్యం. అనంతరం మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని,గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతిరోజూ చెత్తను తొలగించి డంపు యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, పల్లెలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, నాయకులు దాతు అంజి, వేముల అంజి, పెంచాల చందు, బైరిశెట్టి సంపత్, గంగాధర శ్రీకాంత్, ఉట్నూల వంశీ, ఆముదాల రోహిత్ రెడ్డి, తూము రవి, గ్రామస్తులు ఉన్నారు.





## ఘనంగా నిర్వహించిన గోవ్రత,తులసి కళ్యాణం



**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ లో గల శ్రీ మృత్యుంజయ మహా దేవాలయం లో పురాణం మహేశ్వర శర్మ గారి ఆధ్వర్యంలో గోశాల సప్తమ వార్షికోత్సవాల్లో భాగంగా గోమహాయగం,గౌవ్రతములు ,కార్తీక దామోదర పూజ,తులసి కళ్యాణం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పూజలో పాల్గొన్నారని అనంతరం వన బోజన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధానకార్యదర్శి చల్ల మొహనరెడ్డి,సంగెం లక్ష్మణరావు, గిరీజా గోశాల ట్రస్ట్ సభ్యులు బట్టు కరుణాకర్ లు పాల్గొన్నారు

# మెదడును మించిన మేధస్సు!




రోజురోజుకీ కృత్రిమ మేధ (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మనిషి మెదడులా ఆలోచిస్తూ, మనిషి మెదడునే మించుతూ ఎన్నో రంగాలకు చేదోడుగా నిలుస్తోంది. వైద్యం దగ్గరి నుంచి సైన్స్ వరకూ పరిశోధనల పురోగతికి తోడ్పడుతోంది. మానవాళి ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు, సవాళ్లకు పరిష్కారాలు చూపుతోంది. రోజువారీ జీవితాన్ని సులభతరం చేస్తోంది. ఇంత ప్రాచుర్యం పొందుతున్న కృత్రిమ మేధలో అత్యంత కీలకమైంది ఆధునిక మెషిన్ లెర్నింగ్. దీనికి తోడ్పడుతోంది ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్స్. వీటికి వీలు కల్పించే మూల ఆవిష్కరణల సృష్టికర్తలైన జాన్ జె. హాప్‌ఫీల్డ్, జెఫ్రీ ఇ. హింటన్‌కు ఈసారి ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి లభించింది. ఇంతకీ న్యూరల్ నెట్‌వర్క్ అంటే? ఇది మెషిన్ లెర్నింగ్‌కు ఎలా తోడ్పడుతుంది? ఏవిధంగా ఉపయోగపడుతుంది? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో న్యూరల్ నెట్‌వర్క్ ఒక విధానం. ఇదొక రకమైన మెషిన్ లెర్నింగ్ ప్రక్రియ. దీన్ని డీప్ లెర్నింగ్ అనీ పిలుచుకుంటారు. కంప్యూటర్లకు డేటాను ప్రాసెస్ చేయటాన్ని నేర్పించే దీన్ని మన మెదడు స్ఫూర్తితోనే రూపొందించారు. మనిషి మెదడును పోలిన పొరల పొరల నిర్మాణంలో అంతర్గతంగా అనుసంధానమైన నోడ్స్ లేదా న్యూరాన్స్ సాయంతో పనిచేస్తుంది. కంప్యూటర్లు తాము చేసిన తప్పుల నుంచి నేర్చుకోవటానికి, మరింత మెరుగు పడటానికి తోడ్పడే అనుసార వ్యవస్థను ఇది సృష్టిస్తుంది. దీని మూలంగానే కృత్రిమ న్యూరల్ నెట్‌వర్క్‌లు సంక్లిష్ట సమస్యలను పరిష్కరించటం సాధ్యమవుతోంది. డాక్యుమెంట్ల సారాంశాన్ని సృష్టించటం, ముఖాలను గుర్తించటం వంటి పనులు తేలికవుతున్నాయి.

**ఏంటీ వీటి ప్రాముఖ్యం?**

మానవ వనరులు అంతంతగా ఉన్నా కంప్యూటర్లు తెలివైన నిర్ణయాలు తీసుకోవటానికి న్యూరల్ నెట్‌వర్క్‌లు తోడ్పడతాయి. ఎందుకంటే ఇవి సంక్లిష్ట, క్రమ రహితమైన ఇన్‌పుట్, అవుట్‌పుట్ డేటాల మధ్య సంబంధాన్నీ గ్రహించగలవు. దానికి అనుగుణంగా తమను తాము తీర్చుదిద్దుకోగలవు. దీని సాయంతో అసమంజస డేటాను అర్థం చేసుకొని, ఒక సాధారణ అభిప్రాయానికి రాగలవు. ఒకే అర్థం గల రెండు వేర్వేరు ఇన్‌పుట్ వాక్యాలనూ గుర్తించగలవు. ఉదాహరణకు అతడికి ఎలా చెల్లించాలో చెప్పగలవా? నేను డబ్బును ఎలా పంపించాలి? అని రెండు ప్రశ్నలను వేశామనుకోండి. ఈ రెండూ ఒకే అంశానికి చెందిన వాక్యాలని న్యూరల్ నెట్‌వర్క్ తెలుసుకుంటుంది.

**ఎలా పనిచేస్తాయి?**

ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్స్ అనేవి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లు లేదా ఆల్గోరిథమ్‌లు. ఇవి ప్రధానంగా కంప్యూటింగ్ వ్యవస్థల సాయంతో గణిత లెక్కలను పరిష్కరిస్తాయి. మన మెదడు మాదిరిగానే 'ఆలోచిస్తూ', పని చేస్తాయి. మన మెదడులోని నాడీ కణాలు ఒకదాంతో మరోటి అనుసంధానమై సంక్లిష్ట, అత్యంత గాఢ బంధాలను ఏర్పరచుకుంటాయి. ఇవి ఒకదానికి మరోటి విద్యుత్ సంకేతాలను పంపించుకుంటాయి. దీని మూలంగానే మనం సమాచారాన్ని విడమరచుకుంటున్నాం. ఆయా విషయాలను గ్రహిస్తున్నాం, నేర్చుకుంటున్నాం. తప్పొప్పులను గ్రహించి మెరుగుపరచుకుంటున్నాం. ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లూ అచ్చం ఇలాగే ప్రవర్తిస్తాయి. వీటిల్లోని కృత్రిమ నాడీ కణాలు.. అంటే సాఫ్ట్‌వేర్ మాడ్యూల్స్ ఒకదాంతో మరోటి అనుసంధానమై సమస్యలను పరిష్కరిస్తాయి. ఈ మాడ్యూల్స్‌ను నోడ్స్ అనీ అంటారు. వీటి సాయంతో మామూలు న్యూరల్ నెట్‌వర్క్ ఎలా పనిచేస్తుందో చూద్దాం.

ముందుగా బయటి ప్రపంచం నుంచి ఇన్‌పుట్ లేయర్ ద్వారా సమాచారం లోపలికి వస్తుంది. ఇన్‌పుట్ నోడ్స్ ఈ డేటాను వర్గీకరించి, విశ్లేషించి తర్వాత లేయర్‌కు చేరవేస్తాయి.

ఇన్‌పుట్ లేయర్ నుంచి వచ్చిన డేటాను బోలెడన్ని అదృశ్య (హిడెన్) లేయర్లు ఒకదాని తర్వాత మరోటి సునిశితంగా విశ్లేషించుకుంటూ వస్తాయి. అలా అలా తర్వాతి లేయర్లకు పంపిస్తాయి. న్యూరల్ నెట్‌వర్క్ ప్రాసెస్ చేసిన మొత్తం డేటా తుది ఫలితాన్ని అవుట్‌పుట్ లేయర్ అందిస్తుంది. ఇందులో ఒకటి లేదా ఎక్కువ సంఖ్యలో నోడ్స్ ఉండొచ్చు.

**ఎలా ఉపయోగపడతాయి?**

వివిధ రంగాల్లో, పరిశ్రమల్లో న్యూరల్ నెట్‌వర్క్స్ ఇప్పటికే ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి పనితీరును చూస్తే ఎవరైనా అబ్బురపడాల్సిందే. ఉదాహరణకు.. ఎక్స్‌రే, స్కాన్ వంటి ఇమేజ్‌లను చూసి జబ్బులను నిర్ధరిస్తున్నాయి. అదీ చాలా కచ్చితంగా. సామాజిక ధోరణులను వర్గీకరించటం, వడపోయటం.. ప్రవర్తన డేటాను విశ్లేషించటం ద్వారా ఎవరికి ఏయే వస్తువులు, సరకులు అవసరమో సూచిస్తున్నాయి. పెట్టుబడులు, పొదుపుల వంటి సాధనాల చరిత్రను విశ్లేషించి ఆర్థికపరమైన అంచనాలు వేస్తున్నాయి. వస్తువుల నాణ్యతను పసిగడుతున్నాయి, పర్యవేక్షిస్తున్నాయి. రసాయన మిశ్రమాలను గుర్తిస్తున్నాయి.

**వివిధ విధాలుగా..**

**న్యూరల్ నెట్‌వర్క్స్ రకరకాల రూపాల్లో ఉపయోగపడతాయి. కొన్ని ఇవీ..**

**కంప్యూటర్ విజన్:** ఇది ఇమేజ్‌లు, వీడియోల నుంచి కంప్యూటర్లు ఆయా విషయాలను, సమాచారాన్ని సంగ్రహించటానికి తోడ్పడుతుంది. ఇవి న్యూరల్ నెట్‌వర్క్స్ సాయంతో మనుషుల మాదిరి ఇమేజ్‌లను పోల్చుకోగలవు, తేడాను గుర్తించగలవు. స్వయంచాలిత వాహనాలు మార్గ సూచికలను, ఇతర వాహనాలను గుర్తించటంలో కంప్యూటర్ విజనే కీలకం. ఇమేజ్ లేదా వీడియోల నుంచి అనుచిత, అసురక్షిత కంటెంట్‌ను తమకు తామే తొలగించగలవు. గూగుల్ ఫొటోస్‌లో సేఫ్ సెర్చ్ చేస్తున్నప్పుడు భయానక, అశ్లీల దృశ్యాల వడపోతను గమనించే ఉంటారు. నేరగాళ్లను పట్టుకోవటానికి ముఖాలను గుర్తించే పరిజ్ఞానానికీ ఇదే ఆధారం.

**స్పీచ్ రికగ్నిషన్:** ధ్వని, స్థాయి, భాష, యాసలో తేడాలున్నా కూడా న్యూరల్ నెట్‌వర్క్స్ మనుషుల మాటలను విశ్లేషించగలవు. అమెజాన్ అలెక్సా వంటి వర్చువల్ అసిస్టెంట్లు, ఆటోమేటిక్ ట్రాన్‌స్క్రిప్షన్ సాఫ్ట్‌వేర్స్ దీన్నే ఉపయోగించుకుంటాయి. ఉదాహరణకు కాల్స్‌ను తమకు తామే వర్గీకరించి కాల్‌సెంటర్ ఏజెంట్లకు తోడ్పడతాయి. డాక్టర్లు చెప్పే విషయాలను అప్పటికప్పుడు డాక్యుమెంట్ రూపంలోకి మారుస్తాయి. వీడియోలు, రికార్డు చేసిన మీటింగుల సబ్‌టైటిల్స్‌ను కచ్చితంగా చూపిస్తాయి.

**నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్:** కంప్యూటర్ వంటి పరికరాలు నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పీ) సాయంతో టెక్స్ట్‌ను విడమరచు కోవటంలోనూ న్యూరల్ నెట్‌వర్క్స్ పాత్రే కీలకం. టెక్స్ట్ డేటా, డాక్యుమెంట్ల నుంచి కంప్యూటర్లు సమాచారాన్ని గ్రహించుకోవటం, అర్థం చేసుకోవటంలో ఇవి సాయం చేస్తాయి. ఆటోమేటెడ్ వర్చువల్ ఏజెంట్లు, ఛాట్‌బాట్స్ ఉపయోగించుకునేది నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ప్రక్రియనే. ఇది ఈమెయిళ్ల వంటి సుదీర్ఘ సంప్రదింపులను విశ్లేషించి వ్యాపార, వాణిజ్య సంస్థలకు తోడ్పడుతుంది కూడా. సెంటిమెంట్‌ను సూచించే కీలక పదబంధాల జాబితా రూపొందించగలదు. సామాజిక మాధ్యమాల్లో సానుకూల, ప్రతికూల కామెంట్లను గుర్తించటం దీనికి ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఛాట్‌జీపీటి వంటి వాటిల్లో ఏదైనా ఒక అంశం మీద కథనం రాయమని చెబితే క్షణాల్లో ముందుంచుతుంది కదా. ఇదీ ఎన్ఎల్‌పీ చలవే. పెద్ద డాక్యుమెంట్ల సారాంశాన్ని గుది గుచ్చటానికీ ఇదే ఆధారంగా నిలుస్తోంది.

**డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లో..**

డీప్ న్యూరల్ నెట్‌వర్క్ లేదా డీప్ లెర్నింగ్ నెట్‌వర్క్‌లోనైతే కోట్లాది నోడ్స్‌తో కూడిన అదృశ్య లేయర్లు పెద్ద సంఖ్యలో ఉంటాయి. ఒక నోడ్‌కు, మరోదానికి గల అనుసంధానాలను నంబర్ (వెయిట్)తో సూచిస్తారు. ఒక నోడ్ మరోదాన్ని ప్రేరేపిస్తే పాజిటివ్ నంబర్‌గా, అణచివేస్తే నెగెటివ్ నంబర్‌గా పరిగణిస్తారు. ఎక్కువ వెయిట్ గల నెట్‌వర్క్‌లు ఇతర నోడ్స్ మీద మరింత ఎక్కువ ప్రభావం చూపిస్తాయి. సాధారణంగా డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లు ఎలాంటి ఇన్‌పుట్ రకాన్నయినా అవుట్‌పుట్‌గా మార్చగలవు. అయితే ఇతర మెషిన్ లెర్నింగ్ మోడళ్లతో పోలిస్తే వీటికి మరింత ఎక్కువ శిక్షణ అవసరం. మామూలు నెట్‌వర్క్ శిక్షణకు వేలాది డేటా నమూనాలు అవసరమైతే డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లకు లక్షలాది నమూనాలు కావాల్సి ఉంటుంది.

**రికమండేషన్ల సాధనాలు:** యూట్యూబ్‌లో ఏదైనా వీడియోను చూస్తే తర్వాత అలాంటి వీడియోల సూచనలు కనిపించటం గమనించే ఉంటారు. దీనికి మూలం న్యూరల్ నెట్‌వర్క్‌లే. ఇవి యూజర్ల యాక్టివిటీని గమనిస్తూ, ఎవరికి ఏయే అంశాలు నచ్చుతాయో వాటిని సిఫారసు చేస్తాయి. యూజర్లందరి ప్రవర్తననూ విశ్లేషించి, ఆయా వ్యక్తులకు నచ్చిన ఉత్పత్తులు లేదా సేవలను గుర్తించగలవు కూడా. ఉదాహరణకు ఫిలడెల్ఫియాకు చెందిన క్యురలేట్ అనే అంకుర సంస్థ సామాజిక మాధ్యమాల పోస్టులను అమ్మకాలుగా మలచుకోవటానికి కంపెనీలకు తోడ్పడుతోంది.



# వాట్సప్ కాల్ లింక్ షేర్ తేలికగా..

బృంద, వ్యక్తిగత ఛాట్స్‌లో వీడియో, ఆడియో కాల్స్‌ను త్వరగా షేర్ చేయటానికి వాట్సప్ కొత్త ఫీచర్‌ను పరీక్షిస్తోంది. గూగుల్ మీట్, జూమ్‌లో మనం వీడియో సమావేశాల లింక్ మీద క్లిక్ చేసి, ఇతరులతో జాయిన్ అవుతాం కదా. వాట్సప్ కొత్త ఫీచర్ కూడా ఇలాగే పనిచేస్తుంది. నిజానికి ఆడియో, వీడియో కాల్స్ షేరింగ్ సదుపాయం వాట్సప్‌లో ఇప్పటికే ఉంది. కాకపోతే ఇదో పెద్ద తతంగంలా అనిపిస్తుంది. ముందుగా కాల్స్ ట్యాబ్‌లకి వెళ్లి క్రియేట్ కాల్ లింక్ ద్వారా కాల్ టైప్‌ను ఎంచుకొని, తర్వాత ప్లస్ మీట మీద తాకాల్సి ఉంటుంది. ఇప్పుడిది సులభం కానుంది. ప్రస్తుతానికి ఈ ఫీచర్ బీటా టెస్టర్లకు అందుబాటులో ఉంది. త్వరలోనే విస్తృతంగా అందుబాటులోకి రానుంది. మరి దీన్నెలా వాడుకోవాలి?

- **ముందుగా కనెక్ట్ కావాలనుకునే బృంద లేదా వ్యక్తిగత ఛాట్‌ను ఓపెన్ చేయాలి.**
- **కింద బార్ మీదుండే అటాచ్‌మెంట్ గుర్తును నొక్కి, కాల్ లింక్‌ను తాకాలి.**
- **అప్పుడు ఆడియో లేదా వీడియో కాల్ ఆప్షన్ కనిపిస్తుంది. ఇష్టమైనది ఎంచుకోవాలి.**
- **అనంతరం ఆకుపచ్చ రంగులో కనిపించే లింక్ బటన్‌ను నొక్కితే అది అవతలివారికి చేరుతుంది.**

ఇతరులకు కాల్ లింక్‌ను పంపించినప్పుడు ఇద్దరూ జాయిన్ కాల్‌ను నొక్కితేనే మాట్లాడుకోవటం మొదలవుతుందని గుర్తించాలి. గ్రూప్ కాల్స్‌కూ ఇదే వర్తిస్తుంది. అటాచ్‌మెంట్ మెనూలోని కొత్త కాల్ లింక్ బటన్ తేలికగా వాడుకోవటానికి వీలుంటుంది. అందువల్ల ఎక్కువమంది యూజర్లకు నచ్చుతుందని భావిస్తున్నారు.


**లో లైట్ మోడ్ కూడా**

వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు వీడియో కాల్స్ మాట్లాడుకోవటానికి వీలు కల్పించే లో లైట్ మోడ్‌నూ వాట్సప్ తీసుకొచ్చింది. వీడియో కాల్స్‌లో బ్యాక్‌గ్రౌండ్, ఫిల్టర్లను యాడ్ చేయటానికి ఇటీవల పరిచయం చేసిన అప్‌డేట్స్‌లో ఇదొక ఫీచర్. ఐఓఎస్, ఆండ్రాయిడ్ రెండు వర్షన్ల మీదా అందుబాటులో ఉంటుంది. కాకపోతే వెబ్ యాప్‌నకు ఇంకా వర్తింప జేయలేదు.

**దీన్ని వాడుకోవటమెలా?**

- **వాట్సప్ ఓపెన్ చేయాలి.**
- **వీడియో కాల్‌కు కనెక్ట్ కావాలి.**
- **కాల్ మాట్లాడుతున్నప్పుడు పైన కుడిమూలన కనిపించే బల్బ్ గుర్తు మీద తాకాలి.**
- **ఒకవేళ నప్పదని అనుకుంటే లో లైట్ మోడ్‌ను ఆఫ్ చేసుకోవచ్చు.**

# కొత్తకొత్తగా యూట్యూబ్



క్రియేటర్ల సృజనాత్మక భావ వ్యక్తీకరణను దృష్టిలో పెట్టుకొని యూట్యూబ్ సరికొత్త ఫీచర్లను తీసుకొస్తోంది. ఇటీవల జరిగిన 'మేడ్ ఆన్' కార్యక్రమంలో వీటిని ప్రకటించింది. ఈ ఫీచర్ల మూలంగా కృత్రిమ మేధ (ఏఐ) మోడల్‌తో స్వల్ప నిడివి వీడియో క్లిప్స్, షార్ట్స్ కోసం బ్యాక్‌గ్రౌండ్‌ను సృష్టించుకోవటం సాధ్యం కానుంది. యూట్యూబ్ స్టుడియోలో ఇన్‌స్పిరేషన్ ట్యాబ్ ద్వారా కంటెంట్ క్రియేటర్లు ఏఐ బాట్‌ను అడిగి వీడియో ఐడియాలు, టైటిళ్లు, థంబ్‌నెయిల్స్, అవుట్‌లైన్స్ కోసమూ సలహాలు, సూచనలు పొందొచ్చు. ఈ కొత్త ఫీచర్ల మీద ఓ కన్నేద్దామా.

**ఏఐ షార్ట్స్:** యూట్యూబ్ షార్ట్స్ కోసం 6 సెకండ్ల నిడివి గల వీడియోలను సృష్టించే ఏఐ మోడల్ అందుబాటులోకి రానుంది. గూగుల్‌కు చెందిన వియో అనే డీప్‌మైండ్ దీన్ని రూపొందించింది. వీడియోలను పోస్ట్ చేసే ముందు అందులో ఏదైనా తక్కువైందని అనిపించినప్పుడు ఇది తోడ్పడుతుంది. అప్పటికే తీసిన వీడియోకు సరిగ్గా సరిపోయే క్లిప్‌ను సృష్టించటం దీని ప్రత్యేకత. ఈ క్లిప్స్ మీద సింథ్‌ఐడీ అనే వాటర్‌మార్క్ కూడా కనిపిస్తుంది.

**డ్రీమ్ స్క్రీన్:** షార్ట్స్ కోసం బ్యాక్‌గ్రౌండ్లను జనరేట్ చేసుకోవటానికిది సాయం చేస్తుంది. వియోతో అప్‌గ్రేడ్ చేసుకొని ఏఐ జనరేటెడ్ వీడియో బ్యాక్‌గ్రౌండ్లనూ సృష్టించుకోవచ్చు. కాకపోతే వీటిని వాడుకోవటానికి ఈ సంవత్సరం చివరి వరకూ వేచి చూడాలి.

**కమ్యూనిటీస్:** యూట్యూబ్ క్రియేటర్ల ఛానెల్‌లో ఇదో కొత్త విభాగం. ఇందులో క్రియేటర్లు, అభిమానులు కలిసి వీడియోల మీద చర్చించుకోవచ్చు. ప్రస్తుతానికిది కొంతమంది క్రియేటర్లకే అందుబాటులో ఉంది. మున్ముందు దీన్ని ఎక్కువమందికి విస్తరించనున్నారు.

**హైప్:** క్రియేటర్లు పోస్ట్ చేసిన వీడియోలను ఒక్క ట్యాప్‌తోనే ఆకాశానికి ఎత్తేయటానికి (హైప్) తోడ్పడే ఫీచర్. వీడియో దిగువన లైక్ మాదిరిగానే హైప్ బటన్ కనిపిస్తుంది. హైప్స్ సంఖ్య పెరుగుతున్నకొద్దీ టాప్ 100 హైప్డ్ వీడియోల జాబితాలో పైకి చేరుకుంటుంది. యూజర్లు వారానికి మూడు సార్లు మాత్రమే యూట్యూబ్ వీడియోను హైప్ చేయటానికి వీలుంటుంది. సబ్‌స్క్రయిబర్ల సంఖ్య 5లక్షల కన్నా తక్కువున్న క్రియేటర్లు పోస్ట్ చేసిన వీడియోలకు మాత్రమే ఈ ఫీచర్ కనిపిస్తుంది.

**ఆటోమేటిక్ డబ్బింగ్:** ఆడియో ట్రాక్స్‌ను వీడియోలకు జత చేయటానికి ముందే వాటిని వివిధ భాషల్లోకి అనువాదం చేసుకోవటానికిది ఉపయోగపడుతుంది. కొద్ది నెలల్లో దీన్ని ప్రవేశపెట్టనున్నారు. కాకపోతే మొదట్లో స్పానిష్, పోర్చుగీస్, ఫ్రెంచ్, ఇటాలియన్ భాషలనే సపోర్టు చేస్తుంది. స్వరం, నినాదం, చుట్టుపక్కల పరిసరాల ధ్వనులనూ డబ్బింగ్ ఆడియోలో జొప్పించటానికిది తోడ్పడుతుంది. కామెంట్స్ విభాగంలో ఏఐ ఆధారిత జవాబుల సూచనలనూ ఎనేబుల్ చేయనున్నారు.

**ఆభరణాలు, బహుమతులు:** ఇవో కొత్త రకం డిజిటల్ ఐటెమ్‌లు. ప్రత్యక్ష ప్రసారాలు చేస్తున్నప్పుడు అభిమానులు వీటిని క్రియేటర్లకు ఇవ్వచ్చు. ప్రాథమికంగా వీటిని అమెరికాలో వర్టికల్ ప్రత్యక్ష ప్రసారాలకే వర్తింపజేయనున్నారు.

**కనెక్టెడ్ టీవీ:** క్రియేటర్లు టీవీ తెరల మీదే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తున్న నేపథ్యంలో దీన్ని మరింత మెరుగు పరచటం మీద యూట్యూబ్ దృష్టి సారించింది. క్రియేటర్ల ఛానెళ్ల నుంచి నేరుగా టీవీల్లో వీడియోలు, ప్రత్యక్ష ప్రసారాలు ప్లే చేసుకోవటానికి వీలు కల్పించనుంది.




# ఐఫోన్ 16
# యాపిల్ మేధ



'ఇట్స్ గ్లోటైమ్' అని నినదిస్తూ సాగిన యాపిల్ ఐఫోన్ 16 ఆవిష్కరణ వేడుక నిజంగానే కొత్త శోభలతో ప్రకాశించింది. ఐఫోన్ ప్రియులకు పండుగను తలపించింది. ఐఫోన్ 16, 16 ప్లస్, 16 ప్రొ, 16 ప్రొ మ్యాక్స్‌తో పాటు వాచ్ 10, వాచ్ అల్ట్రా, కొత్త ఎయిర్‌పాడ్స్ కూడా గొప్ప ఆసక్తిని రేకెత్తించాయి. ఈసారి వేడుక మరో విశిష్టత యాపిల్ పరికరాలు దండిగా కృత్రిమ మేధ (ఏఐ)ను సంతరించుకోవటం. సొంత జనరేటివ్ ఏఐ పరిజ్ఞానమైన యాపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లతో ఇవి ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. యాపిల్ ఇంటెలిజెన్స్ ఫోన్లకు అందుబాటులోకి రావటానికి కాస్త సమయం పట్టొచ్చు. ఆలోపు దాని గొప్పతనమేంటో చూద్దాం.

**రాత సాధనాలు**

ఈమెయిల్ రాయాలన్నా, సంక్షిప్త సందేశాన్ని పంపించాలన్నా రైటింగ్ టూల్స్ చేదోడుగా నిలుస్తాయి. రాసే విషయాన్ని మరింత సరళంగా, హృద్యంగా, సంక్షిప్తంగా మారుస్తాయి. వృత్తి, ఉద్యోగాల సమాచారానికి అనుగుణంగానూ తీర్చిదిద్దుతాయి. టెక్స్ట్ సారాంశం, కీలక అంశాల జాబితా, పట్టిక వంటి వాటిని రూపొందించటానికీ ఉపయోగపడతాయి. టెక్స్ట్‌ను చదివి, అక్షర దోషాలనూ పరిహరిస్తాయి.

**ఏఐ ఎమోజీ**

ఎమోజీలను జెన్‌మోజీ మరింత ఉన్నత స్థితికి చేర్చనుంది. దీని ద్వారా యూజర్లు తమను తాము వ్యక్తపరచుకోవటానికి ఒరిజినల్ జెన్‌మోజీలను సృష్టించుకోవచ్చు. అదెలా ఉండాలో అక్షరాల్లో వర్ణిస్తే చాలు. దానికి అనుగుణమైన జెన్‌మోజీ ప్రత్యక్షమవుతుంది. అదనపు ఆప్షన్లూ ఉంటాయి. స్నేహితులు, కుటుంబసభ్యుల ఫొటోల ఆధారంగా వారి జెన్‌మోజీలనూ సృష్టించుకోవచ్చు. ఎమోజీల మాదిరిగానే వీటిని మెసేజ్‌లకు యాడ్ చేసుకోవచ్చు. స్టికర్‌గా షేర్ చేసుకోవచ్చు.

**సిరి మారుతోంది**

సిరి భారీగా మారనుంది. పూర్తిగా కొత్త రూపంతో భాషను మరింత బాగా అర్థం చేసుకోవటం, ఇంకాస్త సహజంగా సంభాషించటం వంటి గుణాలను సంతరించుకోనుంది. పర్సనల్ కంటెక్స్ట్ మీద అవగాహన కలిగుండటం, వేర్వేరు యాప్‌లతో పనిచేసే నైపుణ్యం, పరికరం ఫీచర్లు, సెటింగ్స్‌ను అర్థం చేసుకోవటంలాంటి నైపుణ్యాల మూలంగా మంచి వ్యక్తిగత సహాయకుడిలా పనిచేస్తుంది. బిగ్గరగా మాట్లాడలేని సందర్భాల్లో ఐఫోన్, ఐప్యాడ్ తెర కింద తాకి, టైప్ చేసి ఆదేశాలు ఇవ్వచ్చు కూడా. అంతకుముందు చేసిన విజ్ఞప్తులకు సంబంధించిన అంశాలను అడిగినా స్పందిస్తుంది. ఉదాహరణకు ఏదైనా వేడుకను క్యాలెండర్‌లో టిక్ చేసుకొని ఉన్నట్టయితే, ఇప్పుడక్కడ వాతావరణం ఎలా ఉందని అడిగితే వెంటనే జవాబిస్తుంది. ఆన్‌స్క్రీన్ మీదా సిరికి అవగాహన అబ్బింది. అందువల్ల తెర మీద జరుగుతున్న విషయాలనూ అర్థం చేసుకోగలదు. ఎవరైనా స్నేహితుడు అడ్రస్ మారిందని సందేశం పంపించారనుకోండి. కాంటాక్ట్ కార్డులో ఈ చిరునామాను చేర్చమని చెబితే చాలు. వెంటనే చేసి పెడుతుంది.

**పర్సనల్ కంటెక్స్ట్**

నిజానికిది ఫీచర్ కాదు, కానీ యాపిల్ ఇంటెలిజెన్స్‌కు స్తంభం వంటిదని చెప్పుకోవచ్చు. సిరిని ఏదైనా అడిగితే ఇది పరికరంలోని ఫొటోలు, క్యాలెండర్ వాటి నుంచి సమాచారాన్నీ తీసుకుంటుంది. ఉదాహరణకు అమెరికా నుంచి వచ్చే బంధువుల విమానం ఎప్పుడు దిగుతుందో మరచిపోయారనుకోండి. ఈ విషయాన్ని సిరిని అడిగితే అది స్క్రీన్‌షాట్స్, మెసేజెస్ నుంచి సమాచారాన్ని తీసుకొని జవాబిస్తుంది. క్రికెట్ మ్యాచ్, సినిమా టికెట్లు ఎక్కడ సేవ్ చేశామో మరచిపోయినా సిరిని అడగొచ్చు.

**ఇమేజ్ ప్లేగ్రౌండ్**

ఇదో సంక్లిష్ట ఫీచర్. అయినా వాడుకోవటం తేలికే. ఇమేజ్ ప్లేగ్రౌండ్ పరికరంలోని ఏఐనే వాడుకుంటుంది. యూజర్ల అవసరాలకు తగిన సూచనలు అందిస్తుంది. మెసేజెస్, నోట్స్, కీనోట్స్, పేజెస్ వంటి యాప్స్‌లో వినోదాత్మక ఇమేజ్‌లను సృష్టించుకోవటానికిది వీలు కల్పిస్తుంది. ఆయా సందర్భాలకు అనుగుణంగా యానిమేషన్, ఇలస్ట్రేషన్, స్కెచ్ వంటి రూపాల్లో ఇమేజ్‌లను జనరేట్ చేసుకోవచ్చు. ఇందుకోసం బిల్టిన్‌గా వర్ణనలుంటాయి. కావాలంటే వాటిని మార్చుకోవచ్చు, సొంతగానూ వర్ణించొచ్చు. ఉదాహరణకు తెలిసిన వ్యక్తిని టోపీ, కోటు ధరించినట్టుగా ఇమేజ్‌ను సృష్టించమని అడగొచ్చు. పిల్లిని వ్యోమగామిగా అలకరించమని కోరొచ్చు. నిమిషాల్లో అవి ముందుంటాయి. ఈ ఫీచర్ ఫోన్‌లోని లైబ్రరీ, యాప్స్ ఇమేజ్‌లనే వాడుకుంటుంది. కొత్తగా సృష్టించుకున్న ఫొటోలను ఇతర యాప్స్‌తో షేర్ చేసుకోవచ్చు. అయితే ఇది రియలిస్టిక్‌గా కనిపించే ఇమేజ్‌లను సృష్టించదు. వదంతులు వ్యాపించకుండా చూడటానికే ఈ ఏర్పాటు.

**ఇమేజ్ వ్యాండ్**

నోట్స్‌లో ఏదో రాస్తుంటారు. హఠాత్తుగా అక్కడ ఒక చెట్టు బొమ్మ ఉంటే బాగుండునని అనిపించొచ్చు. ఇక్కడే ఇమేజ్ వ్యాండ్ మంత్రదండంలా పనిచేస్తుంది. ఇది నోట్స్ యాప్‌లో రఫ్ స్కెచ్‌ను దానికి సంబంధించిన ఇమేజ్‌గా మార్చేస్తుంది. వేలితో లేదా యాపిల్ పెన్సిల్‌తో స్కెచ్ చుట్టూ వృత్తాన్ని గీస్తే చాలు. ఇమేజ్ వ్యాండ్ ఆ అంశాన్ని విశ్లేషించి, దానికి అనుగుణమైన బొమ్మను సృష్టిస్తుంది. ఖాళీ భాగంలో వృత్తాన్ని గీసినా ఇమేజ్ వ్యాండ్ చుట్టుపక్కల ఉన్న అంశాల ఆధారంగా ఇమేజ్‌ను ముందుంచుతుంది.

**ఛాట్‌జీపీటీ ఇంటిగ్రేషన్**

ఓపెన్ ఏఐ రూపొందించిన ఛాట్‌జీపీటీని సిరి, రైటింగ్ టూల్స్‌కు సమ్మిళితం చేయటం వల్ల పనులు మరింత సులభం కానున్నాయి. ఫొటోలు, డాక్యుమెంట్లకు సంబంధించిన ప్రశ్నలను సిరికి సంధిస్తే అది ఛాట్‌జీపీటీ సహాయమూ తీసుకుంటుంది. కంపోజ్ ఇన్ రైటింగ్ టూల్స్‌తో చిత్తు ప్రతి నుంచీ ఒరిజినల్ కంటెంట్‌ను సృష్టించుకోవచ్చు. ఖాతా లేకపోయినా ఛాట్‌జీపీటీని యాక్సెస్ చేయొచ్చు. ఛాట్‌జీపీటీ సబ్‌స్క్రయిబర్లయితే ఖాతాలతో కనెక్ట్ అయ్యి పెయిడ్ ఫీచర్లనూ వాడుకోవచ్చు.

ప్రజాభూమి

# మూడు సెకన్ల వీడియోకి
## రూ.10 కోట్లు అడగడం విచారకరం



ప్రముఖ తమిళ కథానాయకుడు ధనుష్‌పై నటి నయనతార తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం ఆమె జీవితాధారంగా 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' పేరుతో ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఓ డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఇది ఈ నెల 18న విడుదల కానుంది. ఇందులో 'నానుమ్ రౌడీ దాన్'(నేనూ రౌడీనే) సినిమాలోని 3సెకన్ల వీడియో క్లిప్‌ను వినియోగించగా.. తన అనుమతి లేకుండా ఆ చిత్ర సన్నివేశాల్ని వాడుకున్నందుకు చిత్ర నిర్మాతైన ధనుష్, నయన్‌కు కాపీరైట్ యాక్ట్ కింద రూ.10కోట్లు చెల్లించాలని నోటీసులు పంపారు. ఈ విషయమై ధనుష్‌ను సంప్రదించి అనుమతులు తీసుకోవాలని ఆమె రెండేళ్లుగా ప్రయత్నిస్తున్నప్పటికీ ఆయన ఆ అవకాశం ఇవ్వలేదని.. తనపై ఉన్న వ్యక్తిగత ద్వేషంతోనే దీనికి అనుమతి ఇవ్వలేదని బాధను వ్యక్తం చేస్తూ నయనతార సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఆమె ఆయనకు ఓ బహిరంగ లేఖ రాశారు. ''నా సినీ ప్రయాణం, ప్రేమ, పెళ్లితో పాటు మరికొన్ని విశేషాలతో ఈ డాక్యుమెంటరీ సిద్ధమైంది. దీంట్లో మా జీవితంలో ఎంతో ముఖ్యమైన 'నానుమ్ రౌడీ దాన్' భాగం కాకపోవడం చాలా బాధాకరం. ఈ చిత్రంలోని ఫొటోలు, వీడియోలు, పాటలు వినియోగించుకోవడానికి సంబంధించిన ఎన్‌ఓసీ కోసం దాదాపు రెండేళ్ల నుంచి మీతో పోరాడుతున్నా. ప్రస్తుతం ఇది నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానున్న నేపథ్యంలో మీ ఆమోదం కోసం ఎదురు చూశా. చివరికి మా ఆశల్ని వదులుకున్నాం.మీరు అనుమతి ఇవ్వకపోవడం నా మనసుని ముక్కలు చేసింది. నాపై వ్యక్తిగత ద్వేషంతో మీరిలా చేయడం బాధాకరం. మూడు సెకన్ల క్లిప్ వినియోగించుకున్నందుకు రూ.10కోట్లు డిమాండ్ చేయడం విచారకరం. ఇక్కడే మీ వ్యక్తిత్వం ఎలాంటిదన్నది తెలిసిపోతుంది. మీ నోటీసులకు మేము న్యాయబద్ధంగానే సమాధానమిస్తాం. మీరు మాపై పెంచుకున్న ప్రతీకారం మమ్మల్ని మాత్రమే కాకుండా దీంట్లో భాగమైన ప్రతిఒక్కర్నీ ఎంతో ఇబ్బంది పెడుతోంది. ఇతరుల జీవితాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చనేది తెలియజేస్తూ మా కథను డాక్యుమెంటరీగా చేశాం. మీరూ దీన్ని చూడండి. అలాగైనా మీ మనసు మారొచ్చు'' అంటూ ఆ లేఖలో ధనుష్‌పై విమర్శలు గుప్పించారు నయన. ఆమె కెరీర్‌లో 'నానుమ్ రౌడీ దాన్'కు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఇది ఆమెకు.. విఘ్నేశ్‌కు తొలి సినిమా. ఈ చిత్ర సమయంలోనే వీళ్లిద్దరూ ప్రేమలో పడ్డారు. అనంతరం కొన్నేళ్లకు పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. నయనతార ఆరోపణలపై స్పందించడానికి ధనుష్ నిరాకరించినట్లు సమాచారం.



## నా కోసమే ప్రత్యేకంగా రాయిస్తారట!

తన కెరీర్ కేవలం తెలుగు, హిందీ, తమిళ చిత్రాలకు మాత్రమే పరిమితం కాదు.. అంతకు మించి ఉంటుందని ఆశిస్తున్నా అంటోంది అందాల తార మృణాల్ ఠాకూర్. ఎంచుకున్న పాత్రలతోనే గుర్తుండిపోయే కథానాయికల్లో మృణాల్ పేరు ముందు వరుసలో ఉంటుందనడంలో సందేహమే లేదు. వరుస చిత్రాలతో జోరు ప్రదర్శిస్తున్న ఈ భామ..
ప్రస్తుతం చిత్రనిర్మాతలు తన కోసమే ప్రత్యేకంగా కథలు సిద్ధం చేస్తున్నట్లు, ఈ విషయంలో ఆమె సంతృప్తిగా ఉందని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్.. తన కెరీర్ గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని బయటపెట్టింది. "ఈ మధ్య కాలంలో నేను చాలా స్క్రిప్ట్‌లు వింటున్నాను.
కానీ 'సీతారామం', 'హాయ్ నాన్నా' లాంటి కథలు నన్ను అభిమానుల్లో ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఈ సినిమాలు నా బాధ్యతను మరింత పెంచాయి. నన్ను వాళ్ల ఇంట్లో అమ్మాయిగా స్వీకరించిన తెలుగు ప్రేక్షకులను ఎప్పటికీ నిరాశపరచాలనుకోవట్లేదు. ప్రస్తుతం నా కెరీర్‌లో నేను ఒక్కో మెట్టు ఎక్కుతూ ఉన్నాను. ఎంతో మంది చిత్రనిర్మాతలు నా దగ్గరికి వచ్చి 'మీతో సినిమా చేయాలనుంది. కానీ మీరు 'సీతారామం' లాంటి చిత్రాలతో ఓ బెంచ్‌మార్క్‌ను సెట్‌చేశారు.
దానికి తగ్గట్టే కొంచెం ఆలస్యం అయినా మీ కోసం ప్రత్యేకంగా మంచి పాత్రను రాసి మీ ముందుకు వస్తామ'ని అంటున్నారు. ఈ విషయంలో నాకు కొంత తృప్తిగా ఉంది. నేను ఇంకా చాలా దూరం ప్రయాణించవలసి ఉంద"ని చెప్పుకొచ్చింది.

# వినూత్నమైన థ్రిల్లర్

'ఎస్సై యుగంధర్'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు ఆది సాయికుమార్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని యశ్వంత్ తెరకెక్కిస్తున్నారు. ప్రదీప్ జూలూరు నిర్మాత. మేఘలేఖ కథానాయిక. రాకేందు మౌళి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా శనివారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి సందీప్ కిషన్ క్లాప్ కొట్టగా.. సాయికుమార్ చిత్ర బృందానికి స్క్రిప్ట్ అందించారు. అనంతరం సాయికుమార్ మాట్లాడుతూ.. ''రామోజీరావు పుట్టినరోజు సందర్భంగా ఈటీవీ విన్ వాళ్లతో కలిసి ఈ సినిమాతో చేతులు కలపడం ఆనందంగా ఉంది. వాళ్లు ఈ కథను ఒప్పుకోవడమే మా తొలి విజయం. ఈ చిత్ర టైటిల్ చాలా శక్తిమంతంగా ఉంది. సినిమా విభిన్నంగా కనిపిస్తోంది. విజయం సాధించాలని కోరుకుంటున్నా'' అన్నారు. ''ఇదొక వినూత్నమైన థ్రిల్లర్. చాలా బాగుంటుంది'' అన్నారు దర్శకుడు. హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ.. ''ఈ నెల 18నుంచి చిత్రీకరణ ప్రారంభమవుతుంది. ఈసారి కచ్చితంగా హిట్ కొడుతున్నాం'' అన్నారు. ఈ కార్యక్రమంలో మేఘ లేఖ, ప్రదీప్, సాయికృష్ణ, రాకేందు మౌళి తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే వారం బరిలోకి

కథానాయకుడు రామ్‌చరణ్ కొత్త చిత్రం కోసం రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 16వ సినిమాని బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. ఇప్పటికే లాంఛనంగా మొదలైన ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమైంది. దీని తొలి షెడ్యూల్ వచ్చే వారం నుంచి మైసూర్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకు తగ్గట్లుగా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిసింది.ఓ ఆటను కేంద్రంగా చేసుకుని బలమైన భావోద్వేగాలు నిండిన కథాంశంతో ఈ చిత్రాన్ని ముస్తాబు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం చరణ్ తన లుక్‌ను కూడా మార్చుకుంటున్నారు. ఇందులో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించనున్నారు.



# నవ్విస్తుంది.. ఏడిపిస్తుంది.. ఆలోచింపజేస్తుంది!



"కుటుంబంతో కలిసి చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రోటి కపడా రొమాన్స్'. ఇది అందర్నీ నవ్విస్తుంది.. ఏడిపిస్తుంది.. ఆలోచింపజేస్తుంది" అన్నారు దర్శకుడు విక్రమ్ రెడ్డి. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా హీరోలుగా నటించిన ఈ చిత్రాన్ని విక్రమ్ తెరకెక్కించారు. బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జం సంయుక్తంగా నిర్మించారు. సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి కథానాయికలు. ఈ సినిమా ఈ నెల 22న రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. హీరో తేజ సజ్జా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఈ వేదికపై ఉన్న కొత్త వాళ్లకు ఈ సినిమా ఎన్నో ఏళ్ల కల. కచ్చితంగా ఈ నెల 22న ఈ చిత్రంతో చాలా మంది కొత్త నటీనటులు తెరపై పుట్టనున్నారు" అన్నారు. "యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే చిత్రమిది. దీనిపై మేము చాలా నమ్మకంతో ఉన్నాం. ఇది విజయం సాధించకపోతే నేను దర్శకుడిగా రిటైర్‌మెంట్ ప్రకటిస్తా" అన్నారు దర్శకుడు విక్రమ్ రెడ్డి. చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ.. "ఈ సినిమాలో అన్ని ఎమోషన్లు ఉన్నాయి. నేటి యువతకు నచ్చేలా ప్రేమకథలోని ఓ భిన్నమైన కోణాన్ని దర్శకుడు దీంట్లో ఆవిష్కరించారు" అన్నారు.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)